# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 186 | మంగళవారం 01-7-2025 | పేజీలు : 12 | వెల-3


**2026 జనవరి 1 నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ క్వాంటం వ్యాలీకి అనుబంధంగా ఒక ఎకోసిస్టం ఏర్పాటు**

**డీప్ టెక్నాలజీ, ఏఐ, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు ఏపీలో విస్తృత అవకాశాలు**

**బహుళజాతి సంస్థలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**

**భవిష్యత్ టెక్నాలజీలను పాలనలో, ప్రజా జీవనంలో సమ్మిళితం చేయటమే నా లక్ష్యం**

**అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**నేషనల్ వర్క్ షాప్‌లో క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్ ప్రదర్శన**



# అమెరికాలో సిలికాన్ వ్యాలీ అమరావతిలో క్వాంటం వ్యాలీ

**విజయవాడచీఫ్ బ్యూరో, జూన్ 30 పల్లె వెలుగు** అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 జనవరి 1 నాటికి క్వాంటం వ్యాలీ ప్రారంభం అవుతుందని ఆయన వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఈ క్వాంటం వ్యాలీ పార్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీపై ఏర్పాటు చేసిన నేషనల్ వర్క్ షాప్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విజయవాడలో నిర్వహించిన నేషనల్ వర్క్ షాప్‌కు ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్‌ను భారత్ అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్క్ షాప్‌లో సీఎం

---



# కందనవోలుది ఘనకీర్తి

**ఆంధ్ర రాష్ట్ర మొదటి రాజధాని కర్నూలు**

**మార్కాపురం, కంభం,ఎర్రగొండపాలెం కందనవోలులో భాగమే**

**ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు 1953లో కర్నూలు జిల్లాలో విలీనం**

**నేటి కేఎంసీ ఫోరెన్సిక్ భవనమే నాటి కలెక్టర్ బంగ్లా**

**ప్రప్రథమంగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలు జిల్లా వాసులే**

**తొలి దళిత సీఎం దామోదరంసంజీవయ్య మనవారే**

**నేడు కర్నూలు జిల్లా ఆవిర్భావ దినోత్సవం**




**- మంత్రి ఆదేశాలతో కరీంనగర్ నియోజకవర్గ ప్రజల్లో ఆశలు**

**- నేతల మధ్య సమన్వయం కుదిరేనా..**

**- ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటయ్యేనా..**

గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి నిర్మాణాలు కూడా చేపట్టి వేగవంతంగా పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీతోపాటు మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. దీంతో కరీంనగర్ నియోజకవర్గంలో ఒకవైపు ఆశలు చిగురిస్తుండగా.. మరోవైపు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం

# ఫ్యాక్టరీ పేలుడులో ఎనిమిది మంది మృతి..



**ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు**

**పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్**

**శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!**

పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన పేలుడులో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరం ఎగిరిపడ్డ కార్మికుల్లో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు కార్మికులు చనిపోయారని అధికార వర్గాలు తెలిపాయి. పేలుడు తీవ్రతకు రియాక్టర్ ఉన్న షెడ్డు మొత్తం కూలిపోయిందని, ఫ్యాక్టరీలో మంటలు ఎగిసిపడుతున్నాయని స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. దీంతో శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు చిక్కుకుని ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కార్మికుల్లో పలువురి ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉండగా, పరిశ్రమ నుంచి వెలువడుతున్న ఘాటైన వాసనల కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సిగాచీ

# నేడు తాడేపల్లికి జగన్



**ఈ రోజు సాయంత్రం 7.10 గంటలకు బెంగళూరు నుంచి గన్నవరం చేరుకోనున్న జగన్**

**రోడ్డు మార్గంలో 7.40 గంటలకు తాడేపల్లి నివాసానికి**

**రేపు హైకోర్టులో జగన్ క్వాష్ పిటిషన్ పై విచారణ**

వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు బెంగళూరు నుంచి తాడేపల్లికి రానున్నారు. ఆయన సాయంత్రం 4.50 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 7.10 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా తాడేపల్లిలోని నివాసానికి రాత్రి 7.40 గంటలకు చేరుకుంటారు.

# అమెరికాలో సిలికాన్ వ్యాలీ అమరావతిలో క్వాంటం వ్యాలీ



మాట్లాడుతూ " నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమ విస్తరిస్తోంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలిసి ఐటీ విస్తరణపై చర్చించా. పీపీపీ విధానంలో హైటెక్ సిటీ కట్టాలని ఎల్ అండ్ టీని కోరాను. ఆ తర్వాత ఆ సంస్థ బెంగుళూరు, గురుగాంవ్‌లోనూ ఐటీ భవనాలు కట్టింది. భవిష్యత్ లో భారత్ అతిపెద్ద ఐటీ హబ్ గా మారుతుందని అప్పుడే చెప్పాను. ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశాను. రాజధాని అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయి. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తాం. అమరావతికి రావాలని స్టార్టప్ కంపెనీలను ఆహ్వానిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు వివరించారు.

**2026 జనవరికి అమరావతిలో క్వాంటం వ్యాలీ** నేషనల్ క్వాంటం మిషన్‌ను కేంద్రం ప్రకటించిన వెంటనే అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. "క్వాంటం వ్యాలీ పార్క్ కు అనుబంధంగా పూర్తిస్థాయి ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసి, వందకు పైగా యూజ్ కేసెస్ ను పరీక్షిస్తాం. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు. వివిధ ఉపకరణాల నుంచి రియల్-టైమ్ డేటా విశ్లేషణకు, వ్యవసాయంలో మట్టి తేమ వంటి అంశాలను పర్యవేక్షించడానికి క్వాంటం కంప్యూటింగ్ అవసరం. క్వాంటం టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ, ఏఐలు ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవం. ఈ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఎరో స్పేస్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15 నుంచి వందశాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తాం. డేటా లేక్‌పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. పౌరుల నివాసాలు జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ఫైల్స్, క్లౌడ్ డేటాలను పాలనలో వినియోగిస్తున్నాం. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా రియల్ టైమ్ డేటా వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం. వ్యవసాయ రంగంలో భూమిలో తేమ, ఎరువుల వినియోగం లాంటి అంశాలను కూడా క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లు కూడా వస్తే అవకాశాలు విస్తృతం అవుతాయి. ఫార్మా రంగంలోనూ, వ్యక్తుల ఔషధ వినియోగం వంటి వాటిపై కూడా పరిశోధనలు సాగించవచ్చు. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. క్వాంటం టెక్నాలజీలో పెట్టుబడులు, స్టార్టప్‌లకు ఆహ్వానం క్వాంటం రంగంలో స్టార్టప్‌లు రావడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆవిష్కరణకు ఆకాశమే హద్దు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి సహా ఐదు ప్రాంతాల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ఏర్పాటుచేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఈ మూమెంటంలో బహుళజాతి కంపెనీలు భాగస్వాములు కావాలి. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. భారత్‌లోనే ఉత్పత్తులు తయారు చేసి ఇక్కడి మార్కెట్‌ను వినియోగించుకోవాలి. ఏపీలోనూ వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌ను తయారుచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. పాలనలో పారదర్శకత, వేగం, జవాబుదారీతనం తీసుకురావడానికి ఐటీ ఒక్కటే మార్గమని




బలంగా విశ్వసించాను. హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఒక బలమైన ఐటీ ఎకోసిస్టమ్‌ను సృష్టించాం. ఫలితంగా ఇప్పుడు సైబరాబాద్ ప్రపంచ ఐటీ కేంద్రంగా మారిందని గుర్తుచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి మార్గనిర్దేశనం చేయాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**క్వాంటం టెక్నాలజీ విజన్ లక్ష్యాలను మంత్రి లోకేష్ సాధించాలి** కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదువుకున్న నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రిగా ఉండటం సంతోషదాయకమని గతంలో ఈ శాఖను గ్రాడ్యుయేషన్ చదువుకున్నవారు నిర్వర్తించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. లోకేష్‌కు క్వాంటం వ్యాలీ ద్వారా ఒక విజన్ లక్ష్యాలను సాధించే బాధ్యతను అప్పగించానని ముఖ్యమంత్రి తెలిపారు. తాను నిత్య విద్యార్థినని, భవిష్యత్ టెక్నాలజీని పాలనకు, అభివృద్ధికి ఎలా సమ్మిళితం చేయాలన్నదే తన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వం సహకారంతో సాధిస్తామని ఆయన అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ప్రోటోటైప్‌ను ఐబీఎం నేషనల్ వర్క్ షాప్‌లో ప్రదర్శించింది. నేషనల్ వర్క్ షాప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన క్వాంటం టెక్నాలజీ స్టార్టప్‌లను మంత్రి లోకేష్‌తో కలిసి సీఎం పరిశీలించారు.ల

# ఇందిరమ్మ ఇళ్లు వచ్చేనా?

హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం అమలు వ్యవహారం సజావుగా సాగుతున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీతోపాటు కార్పొరేషన్లు, పట్టణాలపై దృష్టి సారించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. స్థానికంగా కరీంనగర్ నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు ఒకింత అనుమానాలకు కూడా గురిచేస్తున్నాయి.

**ఏర్పాటు కాని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే కరీంనగర్ కార్పొరేషన్ కూడా ఉన్నది. కరీంనగర్ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. ఆ కమిటీ లబ్ధిదారుల జాబితాను గుర్తిస్తేనే ఇళ్ల నిర్మాణానికి మంజూరు పత్రాలు ఇస్తారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో గ్రామ పంచాయతీల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేస్తోంది. తొలి విడతలో ప్రయోగాత్మకంగా కరీంనగర్ రూరల్ మండలంలో కొత్తపల్లిలో 230 ఇళు మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ ఇళ్ల నిర్మాణ పనులు మాత్రమే కొనసాగుతున్నాయి. కమిటీ లేని కారణంగా మరో 3,270 ఇళ్లకు లబ్ధిదారుల గుర్తింపు పూర్తికాకపోవడంతో మంజూరు ఉత్తర్వులు వెలువడలేదు.

**స్పందించని మంత్రులు** జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పుడు మే 29న సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో ఉందని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు కాకపోవడంతో అక్కడ 3270 ఇళ్ల మంజూరు ఇవ్వలేకపోయామన్నారు. వాటిని మంజూరు చేస్తే జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇద్దరు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ స్పందించలేదు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టి జూన్ 22న జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనూ ఇందిరమ్మ ఇళ్ల ప్రస్తావన రాగా అధికారులు అదే విషయాన్ని మళ్లీ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయనా స్పందించలేదు.

**ఆధిపత్య పోరే కారణమా...?** ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య ఆధిపత్య పోరుతోనే కరీంనగర్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటుపై ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకోలేకపోయారని ప్రచారం జరిగింది. జిల్లాలోని చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడంతోపాటు ఇళ్ల నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్‌కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సూచించినవారినే ఇందిరమ్మ కమిటీల్లో నియమిస్తున్నారు. ఇక్కడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీలకు సభ్యుల పేర్లతోపాటు మరికొన్ని పదవుల కోసం ప్రతిపాదనలు చేస్తూ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జాబితా పంపించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా పట్టణంలోని 60 డివిజన్లలో ఇందిరమ్మ కమిటీల్లో చేర్చాల్సిన వారి పేర్లను ఇచ్చారు. వీరిలో పురుమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నంపై ఆరోపణలు చేసి సస్పెన్షన్‌కు గురయ్యారు. సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి కి మంత్రి శ్రీధర్‌బాబు అనుచరుడని పేరుంది. వీరిద్దరిపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సదాభిప్రాయం లేకపోవడంతో వారి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఈ విషయంలో ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉన్నది. మంత్రులిద్దరిని సమన్వయపరిచి ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేస్తారా అనేది వేచిచూడాలి.

## ఫ్యాక్టరీ పేలుడులో ఎనిమిది మంది మృతి..

కెమికల్ ఫ్యాక్టరీ లోపల పరిస్థితి భయానకంగా ఉందని, ఎక్కడ చూసినా కార్మికులు పడిపోయి కనిపించారని అధికారులు తెలిపారు. గాయపడిన వారిని చందానగర్, ఇస్నాపూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 11 ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు యత్నిస్తున్నారు. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు.

# నేడు తాడేపల్లికి జగన్

సింగయ్య మృతికి సంబంధించిన కేసులో వైఎస్ జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై రేపు ఏపీ హైకోర్టులో విచారణ జరగనుంది. ఈ కేసులో పిటిషనర్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. గత విచారణ సందర్భంలో జగన్‌తో పాటు ఇతర వైకాపా నేతలను ఎఫ్ఐఆర్‌లో చేర్చడంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో రేపు వెలువడే ఉత్తర్వులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది. ఈ నేపథ్యంలో రేపు వైఎస్ జగన్ తాడేపల్లిలో ముఖ్య నేతలతో సమావేశమయ్యే అవకాశం ఉందని సమాచారం.

## బీఎస్ఎఫ్ జవాన్‌కు న్యాయం చేయాలని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురు రాజ్ దేశాయ్ నందవరం తాసిల్దార్ కు వినతి,

**నందవరం పల్లె వెలుగు జూన్ 30** దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న ఓ బీఎస్ఎఫ్ జవాన్ తన భూమిని కోల్పోయాడు. అతనికి న్యాయం చేయాలని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ డిమాండ్ చేశారు. సోమవారం నందవరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు గురురాజ్ దేశాయ్ వినతిపత్రం అందజేశారు. గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ, నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ షేక్ ఖలీల్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. 1996లో గురుజాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 193బీ (ఖాతా నెం. 330)లో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, ఖలీల్ తల్లి నబూబీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారు. 1996 నుంచి 2022 వరకు పాసుపుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డులు, అడంగల్‌లో వారి పేర్లే ఉన్నాయని ఆయన వివరించారు. అయితే, 2022లో వైసీపీ ప్రభుత్వం చేసిన భూముల రీసర్వేలో ఈ భూమి 1.32 సెంట్లకు తగ్గిపోయింది. మిగిలిన 0.68 ఎకరాల భూమి పక్క పొలంతో కలిసిపోయిందని, దీనివల్ల షేక్ ఖలీల్ తన భూమిని కోల్పోవాల్సి వచ్చిందని గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి

సెలవుపై వచ్చిన జవాన్ షేక్ ఖలీల్ అప్పట్లోనే మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని గురురాజ్ దేశాయ్ తెలిపారు. నందవరం తహసీల్దార్ కార్యాలయం అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాపిల్లలను వదిలి దేశం కోసం సరిహద్దుల్లో రాత్రింబవళ్లు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ జవాన్లకు రెవెన్యూ అధికారులు చేస్తున్న న్యాయం ఇదేనా అని షేక్ ఖలీల్ ఆవేదన వ్యక్తం చేసినట్లు గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న జవాన్ కు న్యాయం చేసి త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. జై జవాన్ జై కిసాన్ అంటూ అక్కడ దేశ సరిహద్దుల్లో మన దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడుచూ జవాను, ఇక్కడ రైతన్న తన కాయకష్టంతో అహర్నిశలు శ్రమపడుచూ ప్రజలకు అన్నం పెడుచున్న కిసాన్ ఈ ఇద్దరికీ రెవిన్యూ అదికారులు న్యాయం చెయ్యలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రామన్న గౌడు, యూత్ అధ్యక్షులు సాదిక్ , కె. శివ , అబ్దుల్, సలీం , సుభాన్, డానియల్, విక్టర్, గని, సందీప్, వాజిద్ దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# కందనవోలుది ఘనకీర్తి

రాయలసీమ ముఖద్వారం కర్నూలు.. రాజులు, చక్రవర్తులు, నవాబులు, పాలేగాళ్లు పాలించిన నేల ఇది. బ్రిటీష్ పాలకులు భరత గడ్డపై అడుగు పెట్టాక వారి పెత్తనాన్ని సవాల్ చేస్తూ తొలి తిరుగుబాటుకు బీజం వేసిన ఘనచరిత్ర మనది. పాలేగాళ్ల పాలనకు స్వస్తి చెప్పాలని రాయలసీమ జిల్లాలను దత్త మండలాలుగా ప్రటించారు. పాలన సౌలభ్యం కోసం బ్రిటీష్ పాలకులు జిల్లాలను ఏర్పాటు చేశారు. మొదట కడప, బళ్లారి జిల్లాలు ఉండేవి. ఆ తరువాత కర్నూలు జిల్లా 1858 జూలై 1న ఆవిర్భవించింది. నేటితో 167 వసంతాలు పూర్తి చేసుకున్న కర్నూలు జిల్లా ఘనచరిత్రపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

బ్రిటీష్ పాలకులు దత్త మండలాల(రాయలసీమ జిల్లాలు)ను 1801లో కడప, బళ్లారి రెండు జిల్లాలుగా చేశారు. ప్రస్తుత ఉమ్మడి కర్నూలు జిల్లా సగ భాగం కడపలో, మరో సగభాగం బళ్లారి జిల్లాలో ఉండేవి. అంతకుముందు 1800 నవంబరు 1న థామస్‌మన్రో దత్త మండలాలకు ప్రధాన కలెక్టర్ బాధ్యతలు స్వీకరిం చారు. ఆతరువాత నాలుగు జిల్లాలుగా ఏర్పాటు చేశారు. 1858లో కడప జిల్లా నుంచి విడిపోయి కర్నూలు జిల్లా, బళ్లారి జిల్లా నుంచి కొంత భాగం విడదీసి అనంతపురం జిల్లాను ఏర్పాటుచేశారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ విభాగం నిర్వహిస్తున్న భవనమే కర్నూలు జిల్లా తొలి కలెక్టర్ బంగ్లా. కర్నూ లు, నందికొట్కూరు, రామళ్లకోట, పత్తికొండ, నంద్యాల, శిరువెళ్ల, మార్కాపురం, కంభం తాలుకాలు కలిపి కర్నూలు కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చే వరకు జిల్లా స్వరూపంలో ఏ మార్పు రాలేదు. స్వాతం త్ర్యం తరువాత కూడా బనగానపల్లె సంస్థానం కొన్నాళ్లు స్వతంత్రంగానే ఉన్నా.. 1948 సెప్టెంబరు 18న కర్నూలు జిల్లాలో అంతర్భాగం అయ్యింది. 1953లో మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి.. కర్నూలు రాజధాని కేంద్రంగా ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది. అదే ఏడాది అక్టోబరు 1న బళ్లారి జిల్లా నుంచి ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు తాలుకాలను విడిదీసి కర్నూలులో విలీనం చేశారు. అయితే.. రాయలసీమ (దత్త మండలాలు)లో భాగమైన బళ్లారిని కోల్పోక తప్పలేదు.

**జిల్లాల పునర్విభజన తరువాత..** కేంద్ర ప్రభుత్వం 1971లో జిల్లాలు పునర్విభజన చేశారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న మార్కాపురం, గిద్దలూరు, కంభం, ఎర్రగుండపాలెం నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కలిపేశారు. కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, నందికొట్కూరు, నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, కోవెలకుంట్ల, బనగానపల్లె, డోన్ నియోజకవర్గాలతో కర్నూలు మిగిలింది. నియోజకవర్గాల పునర్విభజనతో కోవెలకుంట్ల కనుమరుగై పాణ్యం, మంత్రాలయం నియోజకవర్గాలు ఏర్పాడ్డాయి. ఆత్మకూరు స్థానంలో శ్రీశైలం నియోజకవర్గం వచ్చింది. 2022లో జిల్లాలో పునర్విభజనతో 167 ఏళ్ల పాటు కర్నూలు జిల్లాలో అంతర్భాగంగా ఉన్న నంద్యాల కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పడింది. కర్నూలు జిల్లాలో కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, పాణ్యం నియోజకవర్గంలోని రెండు మండలాలలో కర్నూలు జిల్లా మిగిలింది. నంద్యాల, బనగానపల్లె, ఆళ్లగడ్డ, డోన్, నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాలతో నంద్యాల జిల్లా ఏర్పడింది.

**తొలి తిరుగు బాటు..** రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్ పాలకుల వార్ రూంలోకి మన జిల్లాకు చెందిన రాజ నీతిజ్ఞుడు ఆర్కాట్ రామస్వామి మొదలియర్ ఆహ్వానం పలికారు. జిల్లాకు చెందిన తెర్నేకల్లు ముత్తుకూరు గౌడప్ప, కర్నూలు నవాబు గులాం రసూల్‌ఖాన్, పాలేగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా తొలి తిరుగబాటు చేశారు. 1908లో జిల్లాకు చెందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు బ్రిటీష్ పాలకులు తొలి రాజకీయ ఖైదీగా అరెస్టు చేశారు. స్వాతంత్ర్యం తరవాత కర్నూలు చెందిన సర్దార్ నాగప్ప రాజ్యంగ సభకు ఎన్నికై రాజ్యాంగ నిర్మాణంలో సభ్యుడు అయ్యారు. జిల్లానుంచి విద్యారంగం, రాజనీతిలో ఆర్కాట్ లక్ష్మణస్వామి మొదిలియార్, ఆర్కాట్ రామస్వామి మొదలియార్ సోదరులు, పారిశ్రామికవేత్తగా ఎమ్మిగనూరు మాచాని సోమప్పలు 1954లో భారత ప్రభుత్వం నుంచి ప్రప్రథమంగా పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతిగా, పీవీ నరసంహారావును ప్రధానిగా దేశానికి పంపించారు. తొలి దళిత సీఎం దామోదరం సంజీవయ్య, ఉమ్మడి ఏపీకి రెండు పర్యాయాలు సీఎం బాధ్యతలు చేపట్టిన దివంగత నేత కోట్ల విజయభాస్కరరెడ్డి, బీహార్, పంజాబ్ గవర్నర్‌గా పని చేసిన పెండేకంటి వెంకటసుబ్బయ్య జిల్లా వాసులేకావడం గర్వకారణం.

**చరిత్రకు సింహద్వారం కర్నూలు** కర్నూలు జిల్లా ఘనచరిత్రకు సింహద్వారం. 167ఏళ్ల చరిత్ర మన సొంతం. ఆదిమానవులు నడియాడిన నేల. అశోకుడి శాసనాలు ఇక్కడ ఉన్నాయి. దేశానికి రాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్‌ను, రాష్ట్రానికి ముగ్గురు ముఖ్యమంత్రులను అందించిన జిల్లా కర్నూలు. రాజధానిగా సేవలు అందించి తెలుగుజాతి ఐక్యత కోసం రాజధానిని త్యాగం చేశాం. జిల్లా ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి.. చరిత్రను తరంవాళ్లకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఆచార్య షేక్ మన్సూర్ రహ్మాన్, వ్యవస్థాపకుడు, మానవశక్తి పరిశోధన కేంద్రం,

**కర్నూలు త్యాగాలు, పోరాటాల గడ్డ**

కర్నూలు జిల్లా ఆవిర్భవించి నేటితో 167 ఏళ్ల పూర్తి చేసుకుంది. ఎన్నో త్యాగాలు, పోరాటలు చేసిన గడ్డ. స్వాతంత్ర్య పోరాటంలో సీమ పౌరుషం ఎలా ఉంటుందో బ్రిటీష్ పాలకులకు చూపించి గడ్డ. జిల్లా చరిత్ర చెరగనిది. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తరువాత కర్నూలు వాసుల చేసిన త్యాగాలు గురించి నేటి పౌరువులకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా అవిర్భావ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

## అక్రమ టోల్ గేట్ కేసు.. మళ్లీ పోలీస్ కస్టడీకి మాజీ మంత్రి కాకాణి

## రెండు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం ఈరోజు, రేపు నెల్లూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో విచారణ క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులోనూ ప్రశ్నించనున్న పోలీసులు

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. అక్రమ టోల్ గేట్ నిర్వహణకు సంబంధించిన కేసులో ఆయన్ను విచారించేందుకు న్యాయస్థానం పోలీసులకు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈరోజు, రేపు ఆయనను పోలీసులు విచారించనున్నారు. వివరాల్లోకి వెళితే... కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదైన అక్రమ టోల్ గేట్ కేసులో విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో మరింత లోతైన విచారణ జరిపేందుకు, ఆయన్ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, పోలీసుల అభ్యర్థనను అంగీకరిస్తూ కస్టడీకి అనుమతులు మంజూరు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ రోజు, రేపు కాకాణిని నెల్లూరులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో విచారించనున్నారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ విచారణలో టోల్ గేట్ కేసుకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, కాకాణి గోవర్ధన్ రెడ్డిపై క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలకు సంబంధించిన కేసు కూడా ఉన్న విషయం తెలిసిందే. గతంలో ఆ కేసులో కూడా పోలీసులు ఆయన్ను కస్టడీకి తీసుకుని విచారించారు. ప్రస్తుత విచారణలో టోల్ గేట్ కేసుతో పాటు క్వార్ట్జ్ కేసుకు సంబంధించి కూడా పోలీసులు ఆయన్ను ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# నిలిచిన వాన నీళ్లతో అవస్థలు పడుతున్న కురువపేట వాసులు

## రోడ్డు వేశారు డ్రైన్లు మరిచారు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30 : అక్కడ కురిసే వాన నీళ్లతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం. ఎన్నాళ్ళిలా నిలిచిన నీళ్లతో తాము ఇబ్బందులు పడాలి అంటూ ఆ కాలనీవాసులు అవస్థలు పడుతూ ఉన్నారు... ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరు నుండి ఎర్రగుంట్ల గ్రామానికి వెళ్లే రాస్తాలో అంగన్వాడి పాఠశాల ఎదురుగా కురువపేట కాలనీ ఉంది. ఇక్కడ పది సంవత్సరాల క్రితం దాదాపు 200 అడుగుల మీటర్ల పొడవున సిమెంట్ రోడ్డు వేశారు. సిమెంటు రోడ్డు నిర్మించడమే ఆ కాలనీవా సులకు శాపంగా మారింది. రోడ్డు అయితే వేశారు కానీ డ్రైనేజీ ఏర్పాటు చేసే విషయాన్ని పూర్తిగా విస్మరించారు. ఆనాటి నుండి కాలనీవాసులకు కష్టాలు మొదలయ్యాయి. సిమెంటు రోడ్డు నిర్మాణం ఎగుడుదిగుడుగా నిర్మించడంతో ఒక్కసారి వర్షం పడిందంటే చాలా రోజుల వరకు వర్షపు నీళ్ళు రోడ్డుపై అలాగే నిలిచి ఉంటాయి. నీళ్లు నిలిచిపోయి మురికిగా మారి కంపు కొడుతున్నప్పటికీ ప్రజలు ఈ నీళ్లలోనే నడుస్తూ ఉన్నారు. వర్షాకాలంలో నాలుగు నెలల నుండి కాలనీవాసులు ఇదే పరిస్థితులను ఎదుర్కొంటూ ఉంటారు. సంబంధిత పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూన్ నెల రెండవ తేదీన ఈ విషయంపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. కాలనీ వాసులు చేసిన ఫిర్యాదు మేరకు కొంతమంది పంచాయతీ అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రస్తుతం సిమెంటు రోడ్డుకు మురుగునీటి కాలువలు వేయాలంటే 20 లక్షల రూపాయలు అవుతాయని. ప్రస్తుతం పంచాయతీ శాఖలో నిధులు లేవన్న చావు కబురును చల్లగా చెప్పారు. పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని సిమెంటు రోడ్డు పై నిలిచిన నీళ్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.



# 11 ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూమి అన్యాక్రాంతం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జోన్ 30: వ్వక్ఫ్ బోర్డు కు సంబంధించిన భూమి అన్యాక్రాంతమైపోయింది. ఓ వ్యక్తి దర్జాగా సదరు భూముల ఆక్రమించుకొని 20 ఏళ్లుగా సాగు చేసుకుంటూ లక్షలు ఆర్జిస్తూ దర్జాగా బతికేస్తున్నాడు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలోని 410 సర్వే నెంబర్లు 11 ఎకరాల బోర్డు భూమి ఉంది. ఈ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూమిని బండి ఆత్మకూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు ఒకరు దర్జాగా భూములను సాగు చేసుకుంటున్నాడు. ఎందుకు సంబంధించి వక్ఫ్ బోర్డు కు ఎలాంటి సుంకము చెల్లించడం లేదు. దీన్నిబట్టి చూస్తే వ్వక్ఫ్ బోర్డులోని కొందరు అధికారులకు సాగు చేసుకునే వ్యక్తి ముడుపులు ముట్ట చెబుతున్నాడా అన్న అనుమానాలు వ్యక్తం అవుతూ ఉన్నాయి. ఈ విషయంలో వ్వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ బోర్డు సీఈవో భూముల ఆక్రమణల విషయం వారి దృష్టికి వచ్చిందా లేదా తెలిసినా మౌనంగా ఉన్నారా అన్న అనుమానాలు కూడా తలెత్తుతూ ఉన్నాయి. భూముల ఆక్రమణ విషయం పై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని చర్యలు చేపట్టాలని మండల మైనార్టీ సోదరులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు

## నంద్యాల జిల్లాలో విద్యను మాఫీయా చేస్తున్న ప్రముఖ గుడ్ షేఫర్డ్ ప్రైవేట్,స్కూల్ అవినీతి దందా పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న ఆగ్రహం .

మల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని స్థానిక గుడ్ షెఫర్డ్ ప్రవేట్ స్కూల్ అవినీతి దండ పై విచారణ చేపట్టాలని నేషనల్ ట్రైబుల్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. పత్రిక ప్రకటన లో ఎన్టీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న లు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోప్రముఖ గుడ్ షేఫర్డ్ ప్రైవేట్ , స్కూల్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడి జరుగుతున్నప్పటికీ నియంత్రించడంలో డీఈవో జిల్లా అధికారులు పూర్తిగా విఫలం చెందారనీ తెలిపారు.నంద్యాలలో విచ్చల విడిగా విద్యార్థుల తల్లింద్రులు దగ్గర ఫీజుల రూపంలో



తల్లి తండ్రుల రక్తం తాగుతున్నారని,ప్రవైట్ స్కూల్ అసోసియేషన్ పేరులతో కొంత మంది ప్రవైట్ స్కూల్ యాజమాన్యం దందా చేస్తున్నారని,ప్రైవేట్ విద్యాసంస్థలు-ఫీజుల వివరాలు ఉత్తర్వులు.%+.ూ.వీం.చీశీ.1 ఢ%:1-1-1994 ప్రకారం పాఠశాలలు ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలనీ వున్న కూడా ఆ జివో నీ ఉల్లంఘిస్తున్నట్లు తెలిపారు. వసూలు చేసిన ఫిజుల్లోంచి 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లి%శీ%చాలనీ ప్రతి ఏడాది వార్షిక నివేదికలు,ఆడిట్ రిపోర్ట్ను ప్రభుత్వానికి సమర్పించాలనీ :30-7-2010 ప్రకారం ఫీజులను పెంచాలంటే డిస్ట్రిక్ట్ ఫీ రేగ్యులేషన్ కమిటీ(డి ఎఫ్ ఆర్ సి) అనుమతి తీసుకోవాలనీ,%+.ూ.వీం.చీశీ%.246 ప్రకారం పాఠశాలల నిర్వాహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలనీ అన్నారు. సీబియస్ఈ చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో 'పేరెంట్ టీచర్ అసోసియేషన్' ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ అసోసియేషన్లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించాలనీ, వీరిని సంప్రదించిన తరువాతనే ఫిజులను పెంచాలనీ,%+.ూ.వీం.చీశీ.91 ఢ%:6-8-2009 ప్రకారం వన్ టైం ఫిజుగా అప్లికేషన్ ఫీజు రూ100, రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.500,రిఫన్డబుల్ కాషన్ డిపాజిట్ రూ.5000లకు మించకుండా తీసుకోవాలనీ , జీవోలోని సెక్షన్ 1(%ఎ%) ప్రకారం పాఠ్యపుస్తకాలు,స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కోనాలన్న కచితమైన నిబంధనలేమి పెట్టరాదనీ, వీటి అమ్మకాలకు పాఠశాలల్లో కౌంటర్లు ఏర్పాటు చేయరాదనీ,విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చని, కానీ గుడ్ షేఫర్డ్ స్కూల్ లో అదేమీ జరుగలేదు . ఈ యొక్క స్కూల్ మీద తక్షణమే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి వారు చర్య తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న డిమాండ్ చేయడం జరిగినది.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడం కొరకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ ఆదేశాల మేరకు నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,000 వేల మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సమస్యలను పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీను అన్నారు. మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి ఉంటుందని, తక్షణమే ప్రభుత్వమే బాధ్యత వహించి,మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్ల సమస్యను పరిష్కరించాలని ఇండియన్ రిపోర్టర్స్ జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని ప్రజల కోసం ఇంత సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల సహృదయంతో వ్యవహరించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారంలో భాగంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని,గ్రేడ్ల ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని,పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని,చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని,హెల్త్ అలవెన్స్ లను పెంచాలని ప్రభుత్వాన్ని ఇండియన్ రిపోర్టర్స్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ జాతీయ కార్యదర్శి జాషువా బాబు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు మరియు ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ సభ్యులు ముసుగు రాజు,పవన్ యాదవ్,గుండం గంగాధర్ రెడ్డి,జమాల్ బాషా పాల్గొన్నారు.



# ఎంజేపీ గురుకులంలో మాదిరి ఎన్నికల నిర్వహణ




రంగారెడ్డి, చేవెళ్ల జూన్ 30 మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో ప్రజాస్వామ్య భావన రావడం కోసం భారత ప్రభుత్వ ఎన్నికల విధానాన్ని అనుసరిస్తూ,అవి ఏ విధంగా నిర్వహించబడతాయో పూర్తి అవగాహన కలిగించే విధంగా సాంఘిక శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో స్కూలు మరియు కళాశాల స్థాయిలో విద్యార్థి నాయకులను ( సిపిఎల్,ఎస్పిఎల్)ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల ముఖ్య అధికారిగా ప్రిన్సిపాల్ జంగం నరేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులు పారదర్శకమైన నీతి నిజాయితీ కలిగిన వారిని ఎన్నుకోవడం ద్వారా మెరుగైన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ లింగస్వామి, పీడీ శ్రీనివాస్,పిఓ గణేష్, ఉపాధ్యాయులు, రమేశ్, నాందేవ్, మణిమాల,కృష్ణవేణి, నిర్మల,అనిత అస్మా, సుమలత,భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ,ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన జిల్లా విద్యాశాఖ అధికారులు.




## ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన విద్యాసంస్థలపై గుర్తింపు రద్దు చేయాలి. పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లాలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ డిమాండ్ చేశారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలో పద్మావతి సర్కిల్ వద్దపి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) డిమాండ్ చేశారు.జిల్లాలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.అలాగే ప్రభుత నిబంధనలు మేరకు 25 శాతం ఉచిత విద్యను ప్రభుత్వం కేటాయించిన పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాల్సిన విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను భేఖాతారు చేస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు పొందిన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉండడం వలన విద్యను అంగడి సరుకుగా మారుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో.పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్,నంద్యాల టౌన్ నాయకులు ధను,బాలు,వినయ్,కిరణ్,హరి,నవీన్,మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు చిదానందకు సన్మానం

హెూళగుంద. పల్లె వెలుగు జూన్ 30 రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన చిదానందను మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షుడు ప్రసాద్, బిజెపి నాయకులు సన్మానించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గతంలో ఆలూరు అసెంబ్లీకి బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేశారని ఈయన బిజెపిలో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించారని ఈయన చేసిన సేవలకు రాష్ట్ర పార్టీ గుర్తించి ఈయనను రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నన్ను నియమించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ జాన్టీ వీరేష్, కాశీ విశ్వనాథ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ మహేష్, ఉలిగన్న, జై గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే వైఎస్ఆర్సిపి ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొంటుందని వైఎస్ఆర్ సీపీ కౌన్సిలర్లు హెచ్చరిక.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ప్రభుత్వానికి ప్రజలంతా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చిన శిల్పా సహకార బ్యాంకు చైర్పర్సన్ శిల్ప నాగిని రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రవ్యాప్తంగా 13000 మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర మంత్రి నారాయణ కి సమ్మె నోటీస్ అందజేసిన సమస్యలను పరిష్కారానికి కృషి చేయడం లేదని నిరవధిక సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆరవ రోజు నిరసన దీక్ష కార్యక్రమానికి శిల్పా సహకార బ్యాంకు చైర్ పర్సన్ శిల్ప నాగిని రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ తో పాటు వైఎస్ఆర్సిపి మున్సిపల్ కౌన్సిలర్ అంతా మద్దతుగా పాల్గొన్నారు . మీరు చేసే న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్సిపి ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని ప్రజల కోసం ఇంత సేవ చేస్తున్న ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికుల పట్ల కనికరం లేకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు అందరికీ మున్సిపల్ కౌన్సిల్ అంతా అండగా నిలబడి మీరు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు వైఎస్ఆర్సిపి సంపూర్ణ మద్దతునిస్తూ భవిష్యత్తులో చేసే పోరాటాలలో పాల్గొనేందుకు సిద్ధమవుతామని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పరిష్కారానికి కృషి చేయకపోతే ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, వీరితోపాటు యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి,సీనియర్ నాయకులు కృష్ణయ్య,రామకృష్ణ, ఆదాము, మురళి, రాజశేఖర్, సతీష్, సిద్దయ్య బిబి లతోపాటు 250 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని హెచ్చరించారు. పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వా హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. జూలై 4న చలో విజయవాడ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులంతా సిద్ధమని ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.



# అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి





### లాగిన్ లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా చూడాలి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు... సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 8, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, కార్మిక శాఖ, ఐసిడిఎస్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి







### దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు చేపట్టండి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ **ఆవిష్కరించారు..** ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో దోమలు గుడ్లు పెట్టకుండా ఉంటాయన్నారు.. పారిశుధ్యం, ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ పనులు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బురోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్ల మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి వరంగా మారిన పీ4

**ఎంపీ నాగరాజు కృషితో పీ 4 కింద ఉచితంగా విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన 21వ ఐఏఎస్ అకాడమీ**

**ఉచితంగా అందనున్న డిగ్రీ విద్య తో పాటు , సివిల్స్ కోచింగ్, వసతి, భోజన సదుపాయం**

**అకాడమీ చైర్మన్ ని సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ**

**ఎంపీ నాగరాజు , అకాడమీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థిని , ఆమె తల్లితండ్రులు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు తీసుకోచ్చిన పీ4 కర్నూలు జిల్లాలో ఓ నిరు పేద విద్యార్థినికి వరంగా మారింది.. ఎంపీ నాగరాజు కృషితో పీ4 కింద విద్యార్థినికి ఉన్నత చదువులు ఉచితంగా అందించేందుకు ఓ ప్రయివేట్ కళాశాల ముందుకు వచ్చింది.. ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామానికి చెందిన విద్యార్థిని నిర్మలది నిరు పేద కుటుంబం..ఆమె తల్లితండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.. నిర్మల 2023లో పదవ తరగతి పరీక్షల్లో 600కు గాను 537 మార్కులు సాధించింది.. అయితే పై చదువులు చదివించడానికి ఆర్థిక స్తోమత లేక తల్లితండ్రులు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నించారు.. విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ సృజన నిర్మలను చదివించేందుకుకృషి చేసి ఆస్పరి లోని కస్తూరిబా గాంధీ కళాశాల లో ఇంటర్మీడియట్ లో చేర్పించారు.. ఇంటర్ లో 1000 మార్కులకు గాను 966 తెచ్చుకొని ఔరా అనిపించింది.. అయితే నిర్మల ఐపిఎస్ లక్ష్య సాధనే తన జీవితాశయమని అందుకు తగిన చదువుకు సహకారం అందించాలని సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ని కలిసి అభ్యర్థించింది..దీంతో ఆయన ఈ విషయాన్ని ఎంపీ నాగరాజు దృష్టి కి తీసుకెళ్లారు..దీని పై స్పందించిన ఎంపీ హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐ.ఏ.ఎస్ అకాడమీ వారితో మాట్లాడి నిర్మలకు పీ 4 కింద ఉచిత విద్యను అందించాలని కోరగా... డిగ్రీ ఉచిత చదువు తో పాటు , సివిల్స్ కోచింగ్ , వసతి, భోజన సదుపాయం ఉచితంగా అందించేందుకు అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ముందుకు వచ్చారు... ఈ మేరకు నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ నాగరాజు చేతుల మీదుగా ఉచిత విద్యకు సంబంధించిన పత్రాన్ని అకాడమీ సభ్యులు విద్యార్థినికి అందజేశారు..అనంతరం ఎంపీ అకాడమీ చైర్మన్ ని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు గారు ప్రారంభించిన పీ 4 కార్యక్రమం క్రింద ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యం తో ఉన్న నిర్మలకు ఉన్నత చదువులకు సహకారం అందిస్తున్నందుకు చాలా సంతోషం గా ఉందన్నారు..పీ 4క్రింద తన సాయశక్తుల మేర అవసరం ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్నాని, ప్రతి ఒక్కరు ముఖ్య మంత్రి ప్రారంభించిన పీ 4లో భాగస్థులై ఆపన్నులకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థిని నిర్మల మాట్లాడుతూ తన ఉన్నత చదువులకు, సహకరిస్తున్న ఎంపీ నాగరాజు, 21 సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమీ వారికి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, సివిల్ సర్వీసెస్ లో ఉత్తీర్ణత సాధిస్తానని తెలిపారు...ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ,సీఈఓ విశ్వనాధ్, డైరెక్టర్లు వరుణ్, వేణు, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ విద్యార్థిని నిర్మల ఆమె తల్లితండ్రులు పాల్గొన్నారు..

## పదవి విరమణ పొందిన 9 మంది పోలీసులను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

**ఈ సంధర్భంగా సోమవారం పదవి వీరమణ పొందిన**

1) డిపిఓ సూపరింటెండ్ - ఎస్ . బాగ్య లక్ష్మీ 2) పత్తి కొండ ఎస్సై - ఎస్.టి. జమీర్ 3) ఆదోని పిసిఆర్ ఎస్సై - బి. శ్రీరాములు 4)డిటిసి కర్నూలు ఎస్సై - సి. వెంకట రమణ 5) ఎఆర్ ఎస్సై - బి. శ్రీనివాసులు 6) ఎఆర్ ఎస్సై - ఎమ్. బందే నవాజ్ 7) కర్నూలు పిసిఆర్ ఎఎస్సై - పి.ఆర్ . సులోచన రాణి 8) ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ వి. గోవిందరాజులు 9) ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ డి. హుస్సేనయ్య లను జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ వారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ , నారాయణ, సోమశేఖర్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడండి




**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 30** పచ్చని చెట్లు-ప్రగతి మెట్లు అని ప్రభుత్వం ఏట వేల కోట్లు వెచ్చించి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి పెంచుతోంది. అయితే గజ్జహల్లి గ్రామంలో ప్రతి ఏటా మోహరం పండుగ సందర్భంగా వందలాది చెట్లను నరికి అగ్నికి ఆహుతి చేసి బూడిద పాలు చేస్తున్నారని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈసారి జరగబోయే మొహరం పండుగకు పచ్చని పసురు కప్పిన వృక్షాలను నరకకుండగా తగిన చర్యలు తీసుకుని పర్యావరణాన్ని కాపాడి, భావితరాలకు, ప్రాణులకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రామలింగ, రంగప్ప, షేకన్న గ్రామ ప్రజలు కోరారు.

# సచివాలయంలో ప్రజల పడిగాపులు




**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని సచివాలయం-2లో 12 గంటలవుతున్న అధికారులు రాకపోవడంతో ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ అధికారులు ఇద్దరు మాత్రమే ఉన్నారని, మిగతా ఉద్యోగులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని తెలిపారు. కార్యాలయానికి పని మీద వచ్చిన ప్రజలు వెను తిరిగిపోతున్నారు. సచివాలయాల సిబ్బంది బదిలీలు జరగడంతో ఇంకా సిబ్బంది రాలేదని సచివాలయాల సిబ్బంది తెలిపారు. సచివాలయంలో ఇద్దరు ఉద్యోగులు తప్ప, ఖాళీగా కూర్చిలు దర్శనమిస్తున్నాయి.వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు, సిబ్బంది లేక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు.సచివాలయ సిబ్బంది ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండల అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



# సాదాసీదాగా ఎంపీడీవో పదవీ విరమణ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 30:** అధికారుల పదవీ విరమణ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ఏదో తెలుసా? మధ్యాహ్నం భోజనం ఏం అరేంజ్ చేశారు ఏమిటి? వెజ్జా నాన్ వెజ్ ఆ! అంటూ అందరూ లొట్టలు వేసుకుంటూ అడుగుతుంటారు. కానీ బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దస్తగిరి పదవి విరమణ కార్యక్రమం అత్యంత సాదాసీదాగా సాగింది. విధినిర్వణలో ఎంపీడీవో దస్తగిరి నిజాయితీగా విధులు నిర్వహించారు. పదవీ విరమణ కార్యక్రమానికి తోటి సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దస్తగిరికి చెప్పిన వినలేదు. ఉద్యోగములో చేరేటప్పుడు ఏ విధంగా వచ్చి విధులు నిర్వహించానో పదవీ విరమణ రోజు కూడా అలాగే వెళ్లిపోతాను అంటూ చెప్పుకొచ్చారు. దీనికి అంగీకరించని ఉద్యోగస్తులు సిబ్బంది సోమవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా వచ్చిన దస్తగిరిని తాసిల్దార్ పద్మావతమ్మ,మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్,మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో వసుధ మండల పరిషత్ సిబ్బంది కలసి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎంపీడీవో దస్తగిరి సేవలను కొనియాడారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం





## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 135 ఫిర్యాదులు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) ఇన్ స్టా గ్రాం లో ఛాటింగ్, వీడియో కాల్స్ చేస్తూ రెండున్నర సంవత్సరాల నుండి పరిచయం ఉంది. నేను లండన్ లో హొటల్ మేనేజర్ గా పని చేస్తున్నాను. కడప జిల్లాకు చెందిన ఒక మహిళ చెన్నైలోని ఇన్ఫోటెక్ లో ఉద్యోగం చేస్తూ ప్రేమించి నట్లు నమ్మించింది, పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. ఇరు కుటుంబాలతో బాగా పరి చయం అయింది. డబ్బులు పొదుపు చేసుకుందామని బంగారు , గోల్డ్ కాయిన్స్ వంటివి మొత్తం రూ. 35 లక్షలు తీసుకున్నదని, నేను లండన్ నుండి జూన్ 4 న కర్నూలు కు రావడం జరిగింది. జూన్ 5 నుండి నా మొబైల్ నెంబర్ ను బ్లాక్ చేసి మోసం చేసిందని కర్నూలు , కొత్తపేటకు చెందిన మునీర్ అహమ్మద్ ఖురేషి ఫిర్యాదు చేశారు. 2) కర్నూలు కు చెందిన ఇద్దరు వ్యక్తులు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్, వార్డెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ. 6 లక్షలు తీసుకొని మోసం చేశారని మంత్రాలయం, మండలం , రచ్చుమర్రి గ్రామానికి చెందిన రాజు, మునిస్వామి ఫిర్యాదు చేశారు. 3) పూణేలో %+జుజుఖ్ ఔా=ఖూ% అసోసియేట్ ఇంజనీరింగ్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని, సంవత్సరానికి 5 లక్షల ప్యాకేజి అని, కడప కు చెందిన అశోక్ కుమార్ రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని నకిలీ అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చి, బోర్డు మీటింగ్ , ప్రాజెక్ట్ వర్క్ చేయించి, ట్రైనింగ్ ఇప్పించి మోసం చేశాడని కర్నూలు , మాధవి నగర్ కు చెందిన చంద్రకళ ఫిర్యాదు చేశారు. 4) నా కుమారుడు మధు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి రోజూ వాటిని తీసుకుంటూ తల్లిదండ్రులు అని కూడా చూడకుండా కొడుతూ , వీధిలోని మహిళలను వేధిస్తున్నాడని కల్లూరు మండలం, శివప్ప నగర్ కు చెందిన బోయ రాజమ్మ ఫిర్యాదు చేశారు. 5) జిషింత్ రాణి, శ్రేయస్ లు కలిసి మా ఇద్దరి పిల్లలకి బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 4 లక్షల 30 వేలు తీసుకొని బోగస్ కంపెనీలో ఉద్యోగం ఇప్పించి మోసం చేశారని కర్నూల్ , ఉద్యోగ నగర్ చెందిన ఆర్ . ప్రకాష్ రాజు ఫిర్యాదు చేశారు. 6) గత 30 ఏళ్ళుగా ఉన్న రస్తాను ప్రస్తుతం మూసేసి చేసి మమ్మల్నినానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుగ్గలి మండలం , రాతన గ్రామానికి చెందిన ఆవుల బుడ్డన్న ఫిర్యాదు చేశారు. 7) పత్తికొండ కోర్టు లో ఇంజక్షన్ ఆర్డర్ పెండింగ్ లో ఉన్నా నా పొలంలోకి అక్రమంగా చొరబడి ఆటంకాలు కలిగిస్తున్నారని తుగ్గలి మండలం, తుగ్గలి గ్రామం కు చెందిన మంగలి రంగమ్మ ఫిర్యాదు చేశారుప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాసాచారి, సీఐ లు పాల్గొన్నారు.

# పథాలజీ విభాగాన్ని పరిశీలించిన మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్. డా. కె. చిట్టి నరసమ్మ..



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పథాలజీ విభాగాన్ని పరిశీలించిక మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్. డా. కె. చిట్టి నరసమ్మ.... ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథాలజీ అండ్ మైక్రో బయాలజీ ఆధ్వర్యంలో కర్నూలు మెడికల్ కాలేజి యందు త్వరలో 7 వ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె . చిట్టి నర్సమ్మ సోమవారం కాలేజీ యందలి పథాలజీ విభాగాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సదస్సుకు వివిధ ప్రాంతాలలో నుండి ప్రముఖ వైద్యులు ఈ సదస్సులో పాల్గొంటారని కావున పథాలజి విభాగం యందు వాల్ పెయింటింగ్ అదేవిధంగా కావలసిన ఏర్పాట్ల గురించి పథాలజీ విభాగాధిపతి డా. బాలేశ్వరి ప్రిన్సిపాల్ కు వివరించడం జరిగింది. ప్రిన్సిపాల్ వెంట ప్రొఫెసర్ హేమలత, అసోసియేట్ ప్రొఫెసర్ డా.రేవతి,డా.సునీత అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.షహనాజ్, డాక్టర్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి..

### ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలోని గ్రామాల్లో అంగన్వాడీ నియమకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పుట్టుపల్లెలో అంగన్వాడి వర్కర్ ఓసి మహిళ 01,సీతారామపురం, బుక్కాపురం గ్రామాల్లో అంగన్వాడి హెల్పర్ ఓసి, ఎస్సీ మహిళలకు 2 పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 1వ తేదీ నుంచి 10 తేదీ వరకు దరఖాస్తులను సిడిపిఓ ఆత్మకూరు కార్యాలయం నందు సమర్పించాలన్నారు.పదో తరగతి విద్యా అర్హత ఉండి, 21 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉండి, స్థానిక నివాసితులై ఉండాలన్నారు.

## రహదారి నిర్మాణానికి భూమి పూజ..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం మసీదుపురం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మసీదుపురం గ్రామం నుంచి హైవే వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 90 లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో, భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపినా ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓ ప్రతాపరెడ్డి, దినేష్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఒకవేళ జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి చెస్ పోటీలలో నెరవాటి స్కూల్ విద్యార్థిని ప్రతిభ



**నంద్యాల ప్రతినిధి. జూన్ 30 . (పల్లె వెలుగు ):**ఈనెల 27వ తేదీన జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో నంద్యాల పట్టణంలో గల నెరవాటి స్కూల్ 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సాయి అక్షర ఈ పోటీలలో తృతీయ స్థానము లో నిలిచి రాష్ట్రస్థాయిలో జరిగే చెస్ పోటీలకు ఎంపికైనదని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి జి రామసుబ్బారెడ్డి తెలిపారు.ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థిని వచ్చే నెల 12 13 తేదీలలో వైజాగ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని అన్నారు .జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థినిని మరియు ఇందుకు కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ మోమిన్ ఫరాయతుల్లా అభినందించారు.

# స్కూల్ బస్సులు కండీషన్‌లో ఉండాలి.




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల బస్సులు కండీషన్‌లో ఉండాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ఎంవి రాజేందర్ , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బస్సుల కండిషన్ ను పరిశీలించారు. డ్రైవర్లకు సిపిఆర్ గురించి, ప్రథమ చికిత్స గురించి తెలియజేశారు. పాఠశాల యాజమాన్యానికి సంబంధించిన బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బస్సుల కండిషన్, టైర్లు, హెడ్‌లైట్‌లు బాగుండాలని, అత్యవసర సమయంలో పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్నిమాపక రక్షణ పరికరాలు లేకపోతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వ బోమని చెప్పారు. వాహనదారులు లైసెన్స్‌లు తప్పనిసరిగా పొందాలన్నారు. కర్నూలు నగరం కు చెందిన 40 స్కూల్ బస్సుల తనిఖీ చేసి, జి.ఓ. 286 ఎఫ్ లోని భద్రత ప్రమాణాలను, నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. సిపిఆర్, ప్రథమ చికిత్స గురించి స్కూల్ బస్సు డ్రైవర్లకు నేర్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు.



## ఉచిత చెవి,ముక్కు,గొంతు చర్మవ్యాధుల శిబిరం.

### రెండు రోజులు ఉచిత వినికిడి వైద్య చికిత్సా శిబిరం.

### చెవిటి మిషన్ల కొనుగోలుపై 30 శాతం డిస్కౌంట్.

**నంద్యాల ప్రతినిధి. జూన్ 30 . (పల్లె వెలుగు ):**నంద్యాల పట్టణంలోని తిరుమల పునీత్ ఆసుపత్రిలో ఉచిత ,చెవి,ముక్కు,గొంతు,చర్మ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు వైద్యులు హరిత,అనిల్ కుమార్ లు పేర్కొన్నారు.సంజీవనగర్ గేట్ సమీపంలోని తిరుమల పునీత్ ఆసుపత్రిలో రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వారు మీడియా సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నామని అన్నారు.ఈ శిబిరంలో చెవిలో చీము కారి,వినికిడి సమస్యలు,ముక్కు దిబ్బడ,దూలం వంకర,సైనసైటిస్,తుమ్ములు,ముక్కులో నీరు కారుట,ముక్కులో కోసులు,కండలు,గలిగేలు,గొంతుసమస్యలు, లేజర్ హెయిర్ రిమూవర్,డెరమరోరల్ ఫింపుల్ స్కార్,పులిపిర్లు,ముఖం పై గుంతలు,తెల్ల పొడ లు,అవాంచిత రోమాలు లేజర్ పద్ధతి ద్వారా తొలగించుట తో పాటు రెండురోజులు వినికిడి పరీక్షలు,3 సంవత్సరాలు లోపు పిల్లలకు మాటలు రానివారికి స్పీచ్ థెరపీ పరీక్షలు అనంతరం చెవిటి మిషన్ అవసరం అయినవారికి 30 శాతం డిస్కౌంట్ ఆఫర్ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంత వసూలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నిరుపేద నిర్మలకు చేయూత

### పీ4 కార్యక్రమం కింద నిర్మల చదువుకు సహకారం.

### 21 సెంచరీ అకాడమీ హైదరాబాద్ వారు పై చదువులకు చేయూత.

**ఆదోని పల్లె వెలుగు జూన్ 30** రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ4 కార్యక్రమం కింద నిర్మల విద్యార్థినికి 21ఫస్ట్ సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమీ హైదరాబాద్ వారు ఉచిత చదువు, వసతి, భోజన సదుపాయాలతో మూడు సంవత్సరాల డిగ్రీ, ఐ.ఏ.యస్ కోచింగ్ తో పాటు ఒక సంవత్సరం ప్రత్యేక అడ్వాన్స్ శిక్షణ ఇచ్చుటకు సహకారం అందించడానికి ముందుకు వచ్చిందిని తెలిపారు. ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామానికి చెందిన విద్యార్థిని నిర్మలది నిరు పేద కుటుంబం ఆమె తల్లితండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.. నిర్మల 2023లో పదవ తరగతి పరీక్షల్లో 600కు గాను 537 మార్కులు సాధించింది.అయితే పై చదువులు చదివించడానికి ఆర్థిక స్థోమత లేక తల్లితండ్రులు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నంచారు.విషయం తెలుసుకున్న అప్పటి జిల్లా కలెక్టర్ సృజన నిర్మలను చదివించేందుకు కృషి చేసి ఆస్పరి లోని కస్తూరిబా గాంధీ కళాశాల లో ఇంటర్మీడియట్ లో చేర్పించారు. ఇంటర్ లో 1000 మార్కులకు గాను 966 తెచ్చుకొని ఔరా అనిపించింది.అయితే నిర్మల ఐపిఎస్ లక్ష్య సాధనే తన జీవితాశాయమని అందుకు తగిన చదువుకు సహకారం అందించాలని సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ని కలిసి అభ్యర్థించింది దీంతో ఆయన ఈ విషయాన్ని హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐ.ఏ.ఎస్ అకాడమీ వారితో మాట్లాడి నిర్మలకు పీ 4 కింద ఉచిత విద్యను అందించాలని కోరగా డిగ్రీ ఉచిత చదువు తో పాటు, సివిల్స్ కోచింగ్, వసతి, భోజన సదుపాయం ఉచితంగా అందించేందుకు అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీమతి బి.నవ్య నిర్మల ను అభినందిస్తూ మంచిగా చదువుకుని ఐపిఎస్ కావాలని ప్రోత్సహించారు.పీ 4 కార్య క్రమం క్రింద దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు, తదుపరి ముఖ్య ప్రణాళిక అధికారి సీఈఓ సెట్కూరు వెంటనే ఈ వివరాలు మొత్తం ఆన్లైన్ లో పి4 కార్యక్రమం క్రింద నమోదు చేయించాలని కోరారు. అనంతరం విద్యార్థిని నిర్మల మాట్లాడుతూ తన ఉన్నత చదువులకు, సహకరిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, జాయింట్ కలెక్టర్, 21 సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమీ వారికి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, సివిల్ సర్వీసెస్ లో తప్పక ఉత్తీర్ణత సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్, అకాడమీ డైరెక్టర్లు వరుణ్, వేణు, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ నిర్మల తల్లితండ్రులు పాల్గొన్నారు.



# గిరిజన రైతులను ఆదుకోండి.

**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ .**
**పోడు వ్యవసాయ భూములపై సర్వ హక్కులు కల్పించి పట్టాలు మంజూరు చేయాలి.**
**ఏళ్ల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని గిరిజన శాఖ అధికారులు.**
**గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట అలెబా తాండ గిరిజన రైతులు మొర.**




పల్లె వెలుగు నంద్యాల. పోడు వ్యవసాయ భూములపై సర్వహక్కులు కల్పించి పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ ప్రభుత్వ అధికారులను కోరారు. సోమవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో అలేబా తాండ గ్రామ రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ 1941 సంవత్సరం నుండి దాదాపు 130 గిరిజన కుటుంబాలు పోడు వ్యవసాయం భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అయితే గత ప్రభుత్వంలో వీళ్లకు అటవీ హక్కుల చట్టం కింద (ఆర్ ఓ ఎఫ్ ఆర్) పథకం కింద పోడు వ్యవసాయ భూమిని కేటాయించారు. అయితే సాగు చేసుకుంటున్న భూములపై ఎలాంటి సర్వే చేయకుండా ఆన్లైన్లో ఎక్కించకుండా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. తమ సాగు చేసుకుంటున్న భూములపై పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఏళ్ల తరబడి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏమాత్రం అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆన్లైన్లో లేకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్నదాత సుఖీభవ, సబ్సిడీ రాయితీ రుణాలు లాంటి ఎన్నో పథకాలు నోచుకోలేక పోతున్నామన్నారు. ఆ భూములపైనే ఆధారపడి వారి కుటుంబాలు నివసిస్తున్నారని, వారికి జీవనాధారం ఆ భూములేనని గుర్తు చేశారు. ఇప్పటికైనా గిరిజన శాఖ అధికారులు, ఐటిడిఏ అధికారులు చొరవ తీసుకొని గిరిజన రైతు కుటుంబాలకు పక్కా పట్టా మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలేబా తండా రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా భారి కేడ్లు ఏర్పాటు చేయాలి



ఆదోని పల్లె వెలుగు జూన్ 30 ధనాపురం గ్రామంలో హై స్కూల్ దగ్గర రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్ ప్రదీప్ మాట్లాడుతూ ధనాపురం గ్రామంలో హై స్కూల్ పాఠశాలకు వందల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు కానీ అక్కడ బారి కేడ్లు లేనందువల్ల వాహనాలు అతివేగంగా రావడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని,సబ్ కలెక్టర్ తెలియజేస్తూ వారు మాట్లాడడం జరిగింది.సబ్ కలెక్టర్ తక్షణమే అధికారులకు చెప్పి భారీ కేడ్లు ఏర్పాటు చేపిస్తానని చెప్పడం జరిగింది.

# నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్.

**మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 15 మంది మైనర్లకు 75,000/- జరిమాన.**
**ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి.**
**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా .**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ ,కోవెలకుంట్ల జంక్షన్, వై జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్ ,సిటీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ గాంధీ చౌక్, బైర్మల్ వీధి మొదలగు ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో 15 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడగా వారి ఒక్కొక్కరికి 5000/- చొప్పున 75,000/- జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారించుటకు మరియు తల్లిదండ్రులు, యువతలో చట్టపరమైన అవగాహన కల్పించడం కొరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడుకోవాలని నంద్యాల పట్టణ కేంద్రంలో ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో (మోటార్ వాహన చట్టం నిబంధనలు) మోటార్ వెహికల్ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడుతుందని,లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరం, వాహనం నడిపిన మైనర్కు మరియు వాహనం ఇచ్చిన యజమాని లేదా అతని సంరక్షకుడిపై 5,000 వరకు జరిమానాతో పాటు 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. మైనర్లు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గుర్కె బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు, ప్రాణాలు కోల్పోతున్నారు. కావునప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులకు మరియు మైనర్లకు తెలియజేయడం జరిగింది. తల్లితండ్రులు తమ పిల్లలకు



ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే కుటుంబాలలో తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ఆశా కార్యకర్తల నియామకం కోసం దరఖాస్తులు.



రుద్రవరం. పల్లె వెలుగు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తల ఉద్యోగ భర్తీల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ శుక్రవారం తెలిపారు. జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఆశా కార్యకర్తలు 31 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు .ఇందులో భాగంగా రుద్రవరం మండలంలో లోని ఆలమూరు సచివాలయ పరిధిలోని ఒక ఆశా వర్కర్ పోస్టు ఖాళీగా ఉన్నది. కావున ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అమరనాథ్ రెడ్డి తెలిపారు. నిర్ణీత దరఖాస్తు నమూనాలను వెబ్సైట్లో పొందుపరిచారన్నారు దరఖాస్తులను వచ్చే నెల 2 వ తారీకు సాయంత్రం లోపు ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందచేయాలన్నారు.

# కొలిమిగుండ్లలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ముందు సిపిఐ అధ్యరంలో రైతుల భారీ ధర్నా



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి :-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన రైతు సంఘం నంద్యాల జిల్లా కోలిమిగుండ్ల మండలంలో రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర సిపిఐ పార్టీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు, నంద్యాల జిల్లా %ూ×ుఖజ% కార్యదర్శి పి సుంకయ్య గారి అధ్యక్షతన, సిపిఐ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగా నాయుడు, మరియు సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రామాంజనేయులు గారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన ప్రతి రైతులను వెంటనే ఆదుకోవాలి, భూములు ఇచ్చిన రైతులకు కుటుంబంలో ఫ్యాక్టరీలో పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి, ఆ రైతుకు పింఛన్ ఫ్యాక్టరీ యజమానం నెల నెల పింఛన్ ఇవ్వాలి, అలాగే ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల రామ్కో సిమెంట్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల పంట రైతుల పొలాలు పూర్తిగా కాలుష్య కూరలో చిక్కుకొని పంట దిగుబడి రానందున ఆ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న పండ్లతోట రైతులకు కూడా పంట నష్ట పరిహారం ఫ్యాక్టరీ యజమాన్యం ఇవ్వాలి , గతంలో ఎమ్మార్వో ద్వారా పంటలు నష్టపోయిన రైతులను అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా వారు వేసిన పంటలును అంచనా వేసి వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, ఆ కంప్లైంట్ కు వారు రైతులు సిపిఐ పార్టీ రైతు అనుబంధం సంఘం నాయకులు రంగనాయుడు గారు రామాంజనేయులు గారు సుంకయ్య గారు సోమన్న, సుబ్బారెడ్డి, కొలిమిగుండ్ల ఎమ్మార్వో చర్చలు పిలిచినప్పుడు చర్చలలో రైతులకు న్యాయం జరగక విఫలమైనప్పటికీ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ రైతుల పైన నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారు అని ధర్నా కార్యక్రమం చేపట్టడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఒక వారం రోజులు గడువు ఇయ్యండి మీ న్యాయమైన కోరికలన్నీ తీరుస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమం ఉపసంహరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్, నంద్యాల జిల్లా %ఎజూఱ% పార్టీ కార్యవర్గ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, నంద్యాల జిల్లా %ూ×ుఖజ% ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, టౌన్ సెక్రటరీ పట్టణ శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, నాగరాజు ,దళిత హక్కుల పోరాట సమితి, నాయకులు సురేష్, %ూ×ూఖీ,ూ×ఖీ,ూ×ుఖజ% బనగానపల్లె మండల అధ్యక్ష కార్యదర్శులు కుళాయి స్వామి, రవి, %ూ×ుఖజ% మండల అధ్యక్షులు వడ్డే మహేష్ , సూర్యనారాయణ,ఆటో యూనియన్ నాయకులు కంబగిరిస్వామి, చిన్న, అవుకు ఆటో యూనియన్ నాయకులు నాగాంజనేయులు ,సోను,రాజు, పాల్గొన్నవారు,, శ్రీరాములు, నాగేంద్ర, రమణ, నాగార్జున, రైతు సంఘ నాయకులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి 160 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**
**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 30-06-2025) నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 160 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని.**

1) శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన బండి స్వామిదాస్, మహదేవపురం గ్రామ పొలిమేరలోని తన 5 ఎకరంల పొలముకు, రుద్రవరం మండలం కోటకొండ కొత్తూరు గ్రామానికి చెందిన పగిడి చంద్రపాల్ పొలంలో నుండి రస్తా ద్వారా గత 60 సంవత్సరముల నుంచి రాకపోకలు జరుపుతున్నామని, పగిడి చంద్రపాల్ ఈ సంవత్సరం నుండి నా పొలం గుండా వెళ్లడానికి వీలులేదు అని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాడని ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2) పాణ్యం మండలం, తమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన ఎం.పుల్లయ్య గురువయ్య అను రైతులకు 2024 లో బేయర్ కంపెనీకి చెందిన ఏజెంట్లు జగన్, శ్రీరాములు, వెంకటరమణ అనువారు మొక్కజొన్న సీడ్ విత్తనాలు ఇప్పించి పండిన తర్వాత క్వింటల్ కు 3500 ప్రకారం కొంటామని, నష్టం వస్తే ఎకరానికి 70,000 నుండి 80,000 రూపాయలు నష్టపరిహారం ఇస్తామని చెప్పి మా చేత పంట వేయించారు, పంట నష్టం వచ్చిందని నష్టపరిహారం ఇవ్వమని అడగగా ఈరోజు ఇస్తాం రేపు ఇస్తామని గత ఎనిమిది నెలల నుండి చెప్పుకుంటూ వస్తున్నారని కానీ ఇవ్వలేదు. మమ్మల్ని మోసం చేసిన కంపెనీ పై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని ఎస్పీ కి పిర్యాదు చేసారు. 3)అనంతపురం జిల్లా తాడిపత్రి మండలానికి చెందిన దాసరి చిన్న రవి తండ్రి జకరయ్య అను అతనికి కొలిమిగుండ్ల మండలం, కంభవారిపల్లె గ్రామానికి చెందిన వడ్డే శంకర్ నారాయణ రైల్వేలో టిసి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 14 లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని, డబ్బులు ఇవ్వమంటే, ఇవ్వడం లేదని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు.




# ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలి.. రాష్ట మంత్రి టి.జి భరత్



**మెడికల్ కాలేజీ వద్ద షాపుల యజమానులతో మాట్లాడిన మంత్రి టి.జి భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలని.. షాపుల యజమానులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మెడికల్ కాలేజీ బయట షాపులు ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. షాపుల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పలువురు మృతి చెందిన విషయాన్ని వారికి మంత్రి టి.జి భరత్ వివరించారు. ఈ షాపులు కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా షాపులు ఇస్తామని భరోసా ఇస్తున్న విషయాన్ని వివరించారు. 25 సంవత్సరాల పాటు నెలకు 300 రూపాయలు అద్దె చెల్లించేలా షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కొన్నినెలలుగా ఈ విషయంపై తాను మాట్లాడుతున్నానని అయినప్పటికీ ఇంకా ఒప్పుకోకపోతే ఎలాగన్నారు. షాపులు కోల్పోయినా ప్రత్యామ్నాయం చూపుతున్నామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనవద్దని మంత్రి టి.జి భరత్ వారికి అర్థమయ్యేలా చెప్పారు. రోడ్డు విస్తీర్ణానికి సహకరించాలని ఆయన కోరారు.



# గుండెపోటుతో కవులు రైతు మృతి:



శిరివెళ్ళ : పల్లె వెలుగు- మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన దారం వెంకటేశ్వర్లు అను కౌలు రైతు సోమవారం గుండెపోటుతో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు విలపించారు. కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన దారం వెంకటేశ్వర్లు 6 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేసి పంటలు వేసి పెట్టుబడులు పెట్టి అప్పుల పాలయి తీరని మనోవేదనతో గుండెపోటు వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని లబోదిబోమంటూ విలపించారు. వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని పెట్టుబడులు పెట్టి సుమారు ఆరు లక్షల రూపాయలు అప్పులు చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల భారం అధికమై అప్పులు తీర్చే మార్గం కరువై తీవ్ర మనోవేదనతో గుండెపోటుకు గురై కుటుంబాన్ని పోషించే దారం వెంకటేశ్వర్లు తుది శ్వాస వదిలారని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.





పల్లె వెలుగు నంద్యాల. నేడు నంద్యాల జిల్లాలో రిటైర్మెంట్ కాబడిన పోలీసులకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో,

సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని, మీ సేవలు చిరస్మరణీయం చిరస్మరణీయమని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ తెలిపారు.

**నేడు పదవి విరమణ పొందిన వారి వివరాలు.**

1) వి సి. సత్యనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దొర్నిపాడు పి ఎస్ నంద్యాల. సత్యనారాయణ 1982 లో మొదటగా పోలీస్ శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి కర్నూల్ జిల్లాలో కర్నూల్ తాలూకా,ఆళ్లగడ్డ టౌన్, ఆత్మకూరు, చిప్పగిరి,మిడ్తూర్, నంద్యాల ట్రాఫిక్,పాణ్యం కానిస్టేబుల్ గా సేవలు అందించి, హెడ్ కానిస్టేబుల్ గా ఆళ్లగడ్డ రూరల్, నందివర్గం, నంద్యాల త్రి టౌన్, సంజామలలో మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బనగానపల్లె,నంద్యాల టూ టౌన్,రేవనూరు, ఉయ్యాలవాడ, నంద్యాల త్రీ టౌన్,ఆళ్లగడ్డ టౌన్,దొర్నిపాడు స్టేషన్ లలో సేవలందించారు. ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 43 సంవత్సరాలు పోలీసు శాఖకు సేవలందించి,265 రివార్డ్స్ పొందడం అభినందనీయమన్నారు. ఇంకా ఎస్సై ట్రైనింగ్ లో ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం, నంద్యాల జిల్లా బెస్ట్ ఎస్ఐగా జిల్లా కలెక్టర్ తో అవార్డు పొందటం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

2) కె.దేవేంద్ర కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నంద్యాల త్రీ టౌన్. దేవేంద్ర కుమార్ 1986లో మొదటగా పోలీస్ శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి నంద్యాల వన్ టౌన్ , పెద్ద కడుబూరు, ఆలూరు, సిరివెళ్ల, మహానంది, రేవనూరు మొదలగు పోలీస్ స్టేషన్ లలో పనిచేయడం జరిగింది. ఇప్పటివరకు సుమారు 36 సంవత్సరాలు పోలీసు శాఖకు సేవలందించడం జరిగింది 3) అర్.వెంకటసుబ్బయ్య సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అర్. వెంకటసుబ్బయ్య 1989లో మొదటగా పోలీస్ శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి కొత్తపల్లి, ఆళ్లగడ్డ, ఆలూరు, కోవెలకుంట్ల, మహానంది,బనగానపల్లె మొదలగు పోలీస్ స్టేషన్లలో, పనిచేయడం జరిగింది ఇప్పటివరకు సుమారు 36 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలు అందించడం జరిగింది.

4) జి. జారప్ప ఆర్మ్డు రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్.

జారప్ప మొదటగా 1987 లో పోలీసు శాఖలో తన ప్రయాణాన్ని ప్రారంభించి సుమారు 38 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. మీరు సుదీర్ఘకాలం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీసు శాఖకు సేవలందించడం ఎంతో గర్వంగా ఉందని,మీరందరూ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్.పి భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు మాట్లాడుతూ ఇప్పుడు రిటైర్మెంట్ అవుతున్న వారు కానిస్టేబుల్ గా రిక్రూట్మెంట్ అయినప్పటి నుండి పోలీస్ సేవలో తనతో కలిసి పని చేశారని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. ఎంతో అంకితభావంతో విధుల పట్ల నిబద్ధతతో,అధికారుల పట్ల గౌరవంతో పనిచేశారని వారిని కొనియాడారు.కానిస్టేబుల్ స్థాయి నుండి హెడ్ కానిస్టేబుల్ గా, ఏ ఎస్ ఐ గా ఎస్సైగా ప్రమోషన్ పొంది రిటైర్మెంట్ కావడం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని, ముందున్న జీవితంలో దేవుడు మీకు మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని,మీరు కుటుంబంతో సంతోషంగా గడపాలని దేవున్ని కోరుకుంటున్నట్లు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్ బాబు , జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పి జి.చంద్రబాబు పాల్గొన్నారు.

# ఆయన చేసిన అభివృద్ధి దేదీప్యమానం

## ప్రజల హృదయాలలో మేరువ చిన్న నరసింహారెడ్డి కి చెరగని అభిమానం.



శిరివెళ్ళ : పల్లె వెలుగు- మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో నిరంతరం అభివృద్ధి కోసం పరితపించే ప్రజా నాయకుడు, అభిమానులకు అపర్ణ హస్తం అందించే స్నేహశీలి, కుల మత వర్గ ప్రాంతాల కతీతంగా ప్రజల హృదయాలలో చెరగని శాశ్వత అభిమానాన్ని సంపాదించుకున్న జననేత, శిరివెళ్ల మండలం కామినేని పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి గారు జులై 1 న జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఆయనకు ఇవే మా నా హార్థిక శుభాకాంక్షలు. మేరువ చిన్న నరసింహారెడ్డి ఆశయం దేదీప్యమానంగా వెలుగొందాలని కోరుకుంటున్నాను. అభివృద్ధి సంక్షేమం క్రమశిక్షణ విలువలతో కూడిన రాజకీయానికి నిలువుటద్దంగా మేరువ చిన్న నరసింహారెడ్డి తన సర్పంచ్ పదవికి వన్నెతెచ్చారని గ్రామ ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామం ఏర్పడినప్పటి నుండి జరగని అభివృద్ధిని మేరువ చిన్న నరసింహారెడ్డి హయాంలో చేసి చూపిస్తున్నారని శాశ్వత అభివృద్ధి పనులు ప్రజా సంక్షేమం కోసం సొంత నిధులు సైతం ఖర్చు చేసిన ఘనత మేరువ చిన్న నరసింహారెడ్డి దే అని గ్రామస్తులు కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో అఖండ రాజయోగంతో తరగని ప్రజా అభిమానంతో జీవితం శోభాయ మానంగా వర్థిల్లాలని మేరువ చిన్న నరసింహారెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను సకల దేవతల ఆశీస్సులు అనునిత్యం ఉండాలని గ్రామస్తులు కోరుకున్నారు. ప్రజాసేవకు నిరంతరం పరితపించే విధంగా దేవుడి దీవెనలు ప్రజా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ మరొకసారి సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. **ఇట్లు** కామినేని పల్లె గ్రామపంచాయతీ ప్రజలు మరియు శిరివెళ్ల మండల పరిధిలోని అభిమానులు.

# ఉధ్ధృతంగా పారుతున్న తుంగభద్ర నది గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల



హొళగుంద. పల్లె వెలుగు జూన్ 30 తుంగభద్ర జలాశయం నుంచి సోమవారం సాయంత్రం 6 గంటలకు గేట్లు ఎత్తి దాదాపుగా 2500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో తుంగభద్ర నదీ ఉగ్రరూపం దాల్చింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టాం 100 టీఎంసీలు కాగా ప్రస్తుతం 74.316 టీఎంసీలు నీరు నిల్వ ఉంది ఎగువ కురుస్తున్న భారీ వర్షంనికి 51,191 క్యూసెక్కుల నీరు తుంగభద్ర జలాశయనికి చేరడంతో దిగువకు 10 గేట్లును ఒకటిన్నర అడుగు మేర ఎత్తి 2500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నాట్లు బోర్డు అధికారులు తెలిపారు.

# తక్కువ ధరకు బంగారు ఇస్తామని నమ్మించి మోసం చేసిన నిందితులు అరెస్ట్ల



## పలు వస్తువులు స్వాదీనం,రెండు ఇళ్ళు సీజ్ బాబు ప్రసాద్,కర్నూలు డిఎస్పీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో విజయవాడ,భద్రి హైట్స్,సూర్యరావు పేటకు డా.రాజేంద్ర ప్రసాద్ (55) అనే వ్యక్తిని తక్కువ దరకు బంగారము ఇస్తామని చెప్పి నమ్మించి వద్ద నుండి సుమారు రూ.7.32కోట్లు నగదు రూపం, అలాగే బ్యాంక్ ద్వారా తీసుకున్నారని, నిలదీసి అదిగినందుకు ముద్దాయిలు తనని బెదిరించి 2025 సంవత్సరంలో మార్చి నెల,మొదటి వారంలో కర్నూలు పావని లాడ్జ్ లో ఉండగా నిందితులు పోతురాజు రతన్ కుమార్,జస్వంత్, వసంత్,విశ్వనాధ్,దేవరకొండ సుధీర్, పీటర్ పాల్,శివకుమార్ రెడ్డి లు చంపుతామని బెదిరించి తన వద్ద నుండి బలవంతంగా మరో రూ.50 వేలు తీసుకున్నారని కర్నూలు నగరం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబుప్రసాద్ సహకారంతో ఈ నెల 18వ తేదీన కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా నిందితులు నెల్లూరు జిల్లా,కావలి, వెంగళరావు నగర్ కు చెందిన పోతురాజు రతన్ కుమార్,కట్ట శ్రీకాంత్ ఏ విశ్వనాథ్ పోతూరాజు శాంతి పవన్ కుమార్ ఏ వసంత్, పోతూరాజు శాంతి పవన్ కుమార్ ఏ వసంత్,కొవ్వూరు, బుచ్చిరెడ్డిపాలెం మండలం,రామకృష్ణ నగర్ కు చెందిన పాలకీర్తి జస్వంత్ లను అరెస్ట్ చేసినట్లు మూడవ పట్టణ సిఐ శేషయ్య పేర్కొన్నారు.సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ బాబు ప్రసాద్ వివరాలు వెల్లడించారు.రాబడిన సమాచారం మేరకు నిందితులు నెల్లూరు జిల్లా, కావలిలో వున్నట్లు తెలిసిందన్నారు. దీంతో సిఐ శేషయ్య,సిబ్బందితో కలిసి ఎ5 ముద్దాయి దేవరకొండ సుధీర్ ఇంటికి వెళ్లినట్లు చెప్పారు.తాము వస్తున్న సమాచారం తెలుసుకుని దేవరకొండ సుధీర్,పీటర్ పాల్,శివకుమార్ రెడ్డిలు అక్కడనుండి పరారైనట్లు పేర్కొన్నారు. ఆ ఇంటి పరిసరాలు పరిశీలించగా ఇంటి నుండి తప్పించుకుపోవటానికి నాలుగు దారులు ఉన్నట్లు తెలిసిందన్నారు.పూర్తి స్థాయి విచారణ కోసం స్థానిక తహసీల్దార్ ను సహకారం కోరగా ఇద్దరు విఆర్ ఓలను తమకు కేటాయించడం జరిగింది. వారి ద్వారా ఇంటిని సోదా చేయగా ఇంటిలో క్యాష్ కౌంటింగ్ మిషన్-2, పోలీస్ లాఠీలు -2,హ్యాండ్ కప్స్ విత్ కీ -1,పెద్ద కత్తి -1,నకుల్ డస్టర్స్ -2,సెల్ ఫోన్స్ -5,హెచ్ పి ల్యాప్ టాప్,వాకి టాకీలు -2,పోలీస్ యూనిఫార్మ్స్ -2,రూ. 40వేలు నగదు,బొలెరో వాహనం స్వాదినం చేసుకున్నాం,అలాగే వారి స్వాదినంలో ఉన్న రెండు ఇళ్లు సీజ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా నిందితులు సోమవారం కర్నూలు నగరం, దేవనగర్,ఎంఎస్ -9 లాడ్జి,రూం నంబర్ - 201లో ఉన్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బంది సహాయంతో నిందితులను అరెస్ట్ చేసి,వారి నుండి నాలుగు చిన్న ఫోన్స్,మూడు స్మార్ట్ ఫోన్స్,బంగారము బిస్కెట్స్ - 31,రూ.6.00లక్షలు నగదు,మూడు కార్లు స్వాదినం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



తదుపరి విచారణ నిమిత్తం నిందితులను రిమాండ్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో మూడవ పట్టణ ఎస్సైలు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.



# లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ

ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది. ఫెమా (విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం) నిబంధనల ఉల్లంఘన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనకు విధించిన జరిమానాను బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. దీంతో ఆ జరిమానా భారం లలిత్ మోదీపైనే పడింది.

**అసలేం జరిగింది?** ఐపీఎల్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో ఫెమా నిబంధనలను ఉల్లంఘించారన్న ఆరోపణలపై లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించింది. అయితే, ఈ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ ఆయన గతేడాది డిసెంబర్‌లో మొదట బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాను ఐపీఎల్ పాలకమండలికి ఛైర్మన్‌గా అధికారిక హోదాలో ఉన్నప్పుడు ఈ వ్యవహారం జరిగిందని, బీసీసీఐ నిబంధనల ప్రకారం సంస్థ ప్రతినిధులు ఎదుర్కొనే చట్టపరమైన ఖర్చులను సంస్థే భరించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన వాదనలను బాంబే హైకోర్టు అంగీకరించలేదు. పిటిషన్‌లో పసలేదంటూ కొట్టివేయడమే కాకుండా, లలిత్ మోదీకి అదనంగా రూ.లక్ష జరిమానా కూడా విధించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. బాంబే హైకోర్టు తీర్పును సమర్థించింది. బీసీసీఐ జరిమానా చెల్లించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, చట్ట ప్రకారం ఈ కేసులో తనను తాను రక్షించుకునేందుకు లలిత్ మోదీకి పూర్తి హక్కు ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఐపీఎల్‌కు సారథ్యం వహించిన సమయంలో కోట్ల రూపాయల మేర ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే తీవ్ర ఆరోపణలతో లలిత్ మోదీ 2010లో దేశం విడిచి లండన్‌కు పారిపోయారు. అప్పటి నుంచి ఆయన అక్కడే తలదాచుకుంటుండగా, ఆయన్ను భారత్‌కు రప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. తాజా తీర్పుతో ఆయనకు న్యాయపరంగా మరో ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

# ప్రభుత్వాసుపత్రిలో సమస్యలన్నీ త్వరగా పరిష్కరించాలి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**రోగులకు మెరుగైన వైద్యం అందాలి**

**విద్యుత్ సమస్య, ఫైర్ సమస్య లేకుండా చూసుకోవాలి**

**సీసీ కెమెరాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి**

**హాస్పిటల్‌లోని భవనాలు లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ..హాస్పిటల్ వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్ కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సోమవారం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యాధికారులు, సిబ్బందితో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో నిర్వహించిన అంశాల వారీగా చర్చించి వివరాలు అడిగారు. ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌తో పాటు అధికారులను ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్య ఎక్కడా ఉండకూడదని చెప్పారు. ఏఎంసీ, గైనిక్ ఓటీ, సూపర్ స్పెషాలిటీ ఓటీల్లో యూపిఎస్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలన్నీ సీఎంసీ కిందకి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని మంత్రి తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని ఆదేశించారు. సెక్యూరిటీ విషయంలో రాజీపడొద్దన్నారు. పిజి హాస్టల్ వద్ద స్ట్రీట్ లైటింగ్, పెద్ద పెద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఐ హాస్పిటల్ లో ఫండ్స్ ఉన్నపటికీ పరికరాలు కొనుగోలు చేసేందుకు అనుమతులు కావాలని ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రి దృష్టికి తీసుకొని రాగా.. జిల్లా కలెక్టర్ తో అనుమతులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ఓల్డ్ సిటి వాసులకు ఎంతో ఉపయోగపడే గడియారం ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనకాలజిస్టును గడియారం ఆస్పత్రికి కేటాయించాలని, ఇప్పటికిప్పుడు డిప్యుటేషన్‌పై అయినా అక్కడకు పంపాలని చెప్పారు. వైద్యులు అక్కడ అందుబాటులో ఉంటే ఆ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్యుల నియామకానికి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. రోగులకు మందులు బయట కొనాలని పలువురు సిబ్బంది పంపుతున్నారని వస్తున్న ఫిర్యాదులపై మంత్రి సీరియస్ గా స్పందించారు. ఇలా ఎవరైనా చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హాస్పిటల్‌లో రోగులు, సహాయకులకు మరుగుదొడ్ల ఇబ్బందులు ఉండకూడదని మంత్రి చెప్పారు. అన్ని మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. హాస్పిటల్‌లో ఉన్న జంగిల్ మొత్తం క్లీన్ చేయాలని ఆదేశించారు. టైం లైన్ పెట్టుకొని పని పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. హాస్పిటల్ హద్దులు సర్వచేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో గ్రీనరీ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. హాస్పిటల్‌లో అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేసుకునేందుకు నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. సీటీ టెక్నిషియన్ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పారు. హాస్పిటల్‌లో పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని చెప్పారు. వైద్యులు, రోగులు, ఉద్యోగులు, విద్యార్థుల వాహనాలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఉండాలన్నారు. ఇక హాస్పిటల్ లోని మొత్తం భవనాలను లీకేజీ ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా..వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, జి జి హెచ్ ఏఓ సింధు సుబ్రమణ్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# "తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించి న్యాయం చేస్తుంది.

**-చాబోలు ఇలియాస్,చైర్మన్ నీటి సంఘం నంద్యాల".**
**తెలుగుదేశం పార్టీకి విధేయతకు నిలువెత్తు ప్రతిరూపం. ఆత్మకూరు మండల పరిశీలకుడిగా చాబోలు ఇలియాస్.**
**తెలుగుదేశం పార్టీ పట్ల దశాబ్దాలుగా అభిమానం మరియు అంకితభావంతో పనిచేస్తూ, కష్టకాలంలోనూ పార్టీకి అండగా నిలిచి, తుచా తప్పక పార్టీ ఆదేశాలను పాటిస్తూ ముందడుగు వేసిన నాయకుడు నీటి సంఘం చైర్మన్ చాబోలు ఇలియాస్.**



పల్లె వెలుగు నంద్యాల. గత కొన్ని దశబ్దాల నుండి తెలుగుదేశం పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించి, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిశీలకుడిగా ఆయనను నియమించడం జరిగింది.ఈ క్రమంలో నేడు ఆత్మకూరు మండల సంస్థాగత ఎన్నికల సమావేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిని సమావేశానికి నీటి సంఘం అధ్యక్షుడు ఆత్మకూరు మండల పరిశీలకులుగా చాబోలు ఇలియాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చోబోలు ఇలియాస్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని, కక్షపూరిత రాజకీయం వల్ల రాష్ట్ర అభివృద్ధి తలకిందులైందని విమర్శించారు.ఈ రోజు రాష్ట్రానికి వచ్చిన కూటమి ప్రభుత్వం లక్షలాది తెలుగుదేశం కార్యకర్తల శ్రమకు ఫలితమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలవాలని అన్నారు.తమ గ్రామాల్లో, వార్డుల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి నాయకుడి మీద ఉందని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తెలుసుకొని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రవీంద్ర,టౌన్ అధ్యక్షులు వేణుగోపాల్,మైనారిటీ నాయకులు నూర్ బేగ్,ఇతర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మొహరం ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలి.



హొళగుంద. పల్లె వెలుగు జూన్ 30 మొహరం పండుగ ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డి, హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. హొళగుంద మండల గ్రామాల ప్రజలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ కులామతాలకు అతీతంగా జరుపుకునే పండుగల్లో ఇది మొదటి పండుగ అని తెలిపారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులను హెచ్చరించారు.

## "సుపరిపాలనలో తొలి అడుగు" క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జీల అవగాహన సదస్సు కార్యక్రమం




ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 30 రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి అధ్యక్షతన స్థానిక యర్రగుంట్ల బైపాస్ రోడ్డు భారత్ ఫంక్షన్ హాల్ నందు "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచారంపై క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జీలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ,కే.సి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి ,తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి సుధాకర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబిబుల్లా ,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి ,కే.సి కెనాల్ డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ,జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి , టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్ ,అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బోగా శివకళ్యాణి ,మైనారిటీ నాయకులు మున్నా,బేపారి గౌస్ బాషా,ఖలీల్,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జీలు,నాయకులు,కార్యకర్తలు,నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# బీఎస్ఎఫ్ జవాన్‌కు న్యాయం చేయాలని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురు రాజ్ దేశాయ్





## నందవరం తాసిల్దార్ కు వినతి

నందవరం పల్లె వెలుగు జూన్ 30 దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న ఓ బీఎస్ఎఫ్ జవాన్ తన భూమిని కోల్పోయాడు. అతనికి న్యాయం చేయాలని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ డిమాండ్ చేశారు. సోమవారం నందవరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు గురురాజ్ దేశాయ్ వినతిపత్రం అందజేశారు. గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ, నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ షేక్ ఖలీల్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. 1996లో గురుజాల గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 193బీ (ఖాతా నెం. 330)లో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, ఖలీల్ తల్లి నబూబీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారు. 1996 నుంచి 2022 వరకు పాసుపుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డులు, అడంగల్‌లో వారి పేర్లే ఉన్నాయని ఆయన వివరించారు. అయితే, 2022లో వైసీపీ ప్రభుత్వం చేసిన భూముల రీసర్వేలో ఈ భూమి 1.32 సెంట్లకు తగ్గిపోయింది. మిగిలిన 0.68 ఎకరాల భూమి పక్క పొలంతో కలిసిపోయిందని, దీనివల్ల షేక్ ఖలీల్ తన భూమిని కోల్పోవాల్సి వచ్చిందని గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి సెలవుపై వచ్చిన జవాన్ షేక్ ఖలీల్ అప్పట్లోనే మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని గురురాజ్ దేశాయ్ తెలిపారు. నందవరం తహసీల్దార్ కార్యాలయం అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాపిల్లలను వదిలి దేశం కోసం సరిహద్దుల్లో రాత్రింబవళ్లు ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ జవాన్లకు రెవెన్యూ అధికారులు చేస్తున్న న్యాయం ఇదేనా అని షేక్ ఖలీల్ ఆవేదన వ్యక్తం చేసినట్లు గురురాజ్ దేశాయ్ పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న జవాన్ కు న్యాయం చేసి త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. జై జవాన్ జై కిసాన్ అంటూ అక్కడ దేశ సరిహద్దుల్లో మన దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడుచూ జవాను, ఇక్కడ రైతన్న తన కాయకష్టంతో అహర్నిశలు శ్రమపడుచూ ప్రజలకు అన్నం పెడుచున్న కిసాన్ ఈ ఇద్దరికీ రెవిన్యూ అదికారులు న్యాయం చెయ్యలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రామన్న గౌడు, యూత్ అధ్యక్షులు సాదిక్ , కె. శివ , అబ్దుల్, సలీం , సుభాన్, డానియల్, విక్టర్, గని, సందీప్, వాజిద్ దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# జులై లో మైనార్టీల మహాసభకు రంగయ్య రావాలని ముస్లిం సోదరులు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 30 సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆదోని మైనారిటీ లు జులై లో మైనారిటీ ల మహా సభ కు ఆహ్వానం తెలిపిన మైనారిటీ లు మహా సభ లో వందలాది మంది మైనారిటీ లు సమతా సైనిక్ దళ్ లో చేరిక సమతా సైనిక్ దళ్ ఆశయాలు నచ్చి ఆకార్షితులు అవుతున్న యువత మరింత పాటిస్టితం అవుతున్న %బూాణ% సైన్యం జిల్లా నాయకత్వం పై రంగయ్య ప్రశంసజల్లు రాజ్యాంగన్ని హక్కులను కాపాడుకోవడం సమతా సైనిక్ దళ్ ప్రధాన పాత్ర ఆదోని మైనారిటీ నాయకులు జమిల్ రెహమాన్ రోషన్ కి ధన్యవాదములు ప్రతీ పేదవాడికి అండగా సమతా సైనిక్ దళ్ ఉంటుంది సమతా సైనిక్ దళ్ లో మరిన్ని చేరికలకు మరింత సమాచారం కొరకు జాఫర్ లక్ష్మణ్ రోషన్ ని సంప్రదించండి వారు తెలిపారు



## ఉచిత కంటి వైద్య పరీక్షలు

### పరీక్షలకు ఆదేశించిన జమ్మలమడుగు టిడిపి యువ నాయకులు




యర్రగుంట్ల పల్లె వెలుగుజూన్ 30 మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఆదేశాల మేరకు కలమల్ల సచివాలయం1 నందు ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు పొన్న శివశంకర్ రావు,పొన్న చంద్ర వారి ఆధ్వర్యంలో... డాక్టర్ "ఎల్. హరీష్ రెడ్డి. వారి సిబ్బంది ఆధ్వర్యం లో కంటికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా నిర్వహించరు శుక్లం,కంటి పొర వున్న వారిని గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కంటికి సంబంధ ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుంది. ప్రజలకి అవగాహన కల్పించారు.



# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని

## అడిషనల్ సెక్రెటరీ సునీల్ రాజ్ కుమార్ ని కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 30 జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య మాదిగ ఆధ్వర్యంలో తాడేపల్లె,మంగళగిరి పలు శాఖల్లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ కులాల వారు బడి చదువుతున్న పిల్లలు సీట్లు రాలేకపోవడంతో తల్లిదండ్రులు వలసలకు తీసుకువెళ్లి బడి మధ్యలోనే ఆపుతున్నారు. కావున ఈ పేద వలస విద్యార్థులు చదువుకోడానికి బాలికలు బాలురులకు 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు సీట్లు ఎక్కువ పెంచి ప్రతి ఒక్కరు అడ్మిషన్ వచ్చే విధంగా దోహదం చేయాలి, లేకపోతే జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం నుండి వలస కూలీ విద్యార్థులతో భారీ ఎత్తున తాడేపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాల కార్యదర్శి ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇన్చార్జి మాదాసుల రాజబాబు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు శావల రాజు, కర్నూల్ టౌన్ నాయకులు కరుణాబాబు, ప్రేమ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీలో ఉద్యోగం చాలా శ్రమతో కూడుకున్నది

**- ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారు..**

**- పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి**

**పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి : టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగం చేయడం అంటే చాలా శ్రమతో కూడుకున్నదని, ప్రతీ ఉద్యోగి సంస్థ యొక్క అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన అంబాల సాంబయ్య గత 28 ఏళ్ళుగా టీజీఎస్ఆర్టీసీలో బస్సు డ్రైవర్ విధులు నిర్వర్తిస్తున్న ఆయన పదవీ విరమణ సన్మాన మహోత్సవం సోమవారం భూపాలపల్లి లోని ఆర్టీసీ డిపోలో జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ముందుగా సాంబయ్య దంపతులకు ఎమ్మెల్యే పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గణపురం మండలం కరకపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య గత 28 ఏళ్లుగా ఆర్టీసీలో బస్సు డ్రైవర్ గా పనిచేసి నియోజకవర్గ ప్రజలతో పాటు అధికారుల, తోటి ఉద్యోగుల మన్ననలను పొందారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని.. అయితే ఇన్ని రోజులు వారు ఎలాంటి సేవలందించారన్నది చాలా రోజుల పాటు గుర్తుంటుందన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో సుదీర్ఘకాలం పాటు చేయడం చాలా శ్రమతో కూడుకున్నదన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు, డిపోలో పని చేసే ఇతర సిబ్బంది శారీరక శ్రమ అంతా ఇంతా కాదన్నారు. వీరంతా ప్రతి రోజు పని చేస్తేనే ఎన్నో వేల మంది తమ తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుతారన్నారు.పదవీ విరమణ పొందుతున్న సాంబయ్య ఇన్ని రోజులు పాటు చాలా కష్టపడ్డారని, ఇక నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు ఉన్నారు.

# డి ఎస్ సి అభ్యర్థులకు

## బుట్టా ఫౌండేషన్ ఆధ్వరంలో మధ్యాహ్న భోజనం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 30 ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో %ఇుాజ% అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన నిత్య మధ్యాహ్న భోజన వసతి అభ్యర్థులు ఎదుర్కొంటున్న శ్రమను ఆదరిస్తూ, ఆరోగ్య పరిరక్షణ దృష్టితో ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం ప్రతిరోజూ విజయవంతంగా కొనసాగుతోంది ఈరోజు భోజన వసతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందవరం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి , పార్టీ నాయకులు కడిమెట్ల నాగార్జున రెడ్డి హాజరై అభ్యర్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అభ్యర్థుల నుంచి వస్తున్న ప్రోత్సాహకర స్పందన ఈ సేవా కార్యక్రమానికి మరింత ప్రేరణనిస్తోంది. సమాజం కోసం నిరంతరంగా సేవలందించే బుట్టా ఫౌండేషన్ ఈ విధంగా మానవీయతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్, 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, ఎమ్మిగనూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.యండి.షరీఫ్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు రవి కుమార్, కదిరికోట రాజ్ కుమార్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**ఉద్యమకారుల శాంతియుత దీక్ష లో ఉద్యమకారుల డిమాండ్**

భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుత దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్నా తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చకుండా జాప్యం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల కాలం పాటు తమ వృత్తులను, వ్యాపారులను పక్కన పెట్టి నేడు ఆర్థికంగా శారీరకంగా నష్ట పోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ నియమించి ఝూర?ండ్ తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు పెన్షన్లు బస్సు, ట్రైన్, హెల్త్ కార్డులు తదితర వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శాంతియుత దీక్షా శిబిరానికి బిజెపి మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు హజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, ప్రదాన కార్యదర్శి బండారి శంకరయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, బడితెల వెంకటస్వామి, కోంఢ్ర సారయ్య, చొప్పరి రాజు, ముద్రవేణి కిష్టయ్య, గడ్డం సమ్మక్క, బండారి యశోద, జునగరి పద్మ,అక్కల రాజేశ్వరి,మద్దెల విజయ, మీనుగు నాగేష్,తోకల గట్టయ్య,ఆకుల సదానందం,రేకుంట్ల గోవర్ధన్.చల్ల మొండి తదితరులు పాల్గొన్నారు.ల

# నూతన కమిటీలు ఎన్నికలు పట్టణ కార్యదర్శిగా జి రంగన్న

## మండల కార్యదర్శిగా రాజీవ్



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 30 భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కుర్ని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 11,వ నియోజకవర్గ ప్రతినిధుల మహాసభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి.రామచంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప , ఎమ్మిగనూరు పట్టణం మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది పట్టణ కార్యదర్శిగా కామ్రేడ్ రంగన్న మండల కార్యదర్శిగా కామ్రేడ్ రాజీవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహిళలు పాల్గొన్నారు

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

## కీసర సీఐ శ్రీనివాస్



జూన్ 30, పల్లె వెలుగు: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని కీసర సీఐ శ్రీనివాస్ అన్నారు. మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాలలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అహ్మద్ గూడ వివిఎంఆర్ గ్రామర్ హైస్కూల్ లో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఐ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు.. విద్యార్థులు,యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.మత్తు పదార్థాల భారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనం అవుతోందన్నారు.శారీరక, మానసిక ఆరోగ్యం విచ్ఛిన్నం కావడంతో పాటు,ఆర్థిక సమస్యలు,సమాజంలో గౌరవం లేకుండా పోతుందన్నారు.యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగాలకు,ఏ ఇతర దేశాలకు కూడా వెళ్లే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళు_ందన్నారు.విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ కూడా నిర్వహించామని, విద్యార్థులు,యువత తమ పరిసరాలు,విద్యాలయాలు,ఇతర చోట్లఎక్కడైనాడ్రగ్స్,గంజాయి, వినియోగించినా, విక్రయించినా, తరలించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.విద్యార్థులు,యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు.డ్రగ్స్ నియంత్రణలో పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ కె లక్ష్మణ్,వివిఎంఆర్ స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున్ రెడ్డి,హెడ్మాస్టర్ సుజాత,నేషనల్ బంజారా మిషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ నాయక్,జిల్లా అధ్యక్షుడు రవిరాజ్ రాథోడ్,మురళి నాయక్,మల్లేష్, హరి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# హోట్టహాసంగా కొలువు నాకు సిద్ధంగా బయలుదేరిన పీర్లు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యంనియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల పెసరవాయి గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా కొలువు తినడానికి బయలుదేరిన సందర్భముగా మేళ తాళాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామములోని ప్రజలు భక్తాదులు విరిగిరిగా పాల్గొని పేర్లను ఒరేగింపుగా తీసుకువచ్చి ఊర్లో ఉన్న పీర్ల చవడి నందు సమయపాలన పాటించి కొలువు తీర్చడం జరిగింది ఈ కార్యక్రమంలో గడివేముల పోలీస్ సిబ్బంది భక్తులకు ఇతర అల్లరి ముఖాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై సిసి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో మరియు గడివేముల పోలీస్ సిబ్బంది సమయం పాలన పాటిస్తూ కొలుపు తీర్చడం జరిగింది ఈ కార్యక్రమంలో కులమతలకు అతీతంగా గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వినతుల పరిష్కారానికి కృషి చేయాలి :జిల్లా కలెక్టర్





భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి: ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వీకరించారు.అనంతరం ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి,పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 దరఖాస్తులు అందాయనీ, వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను సున్నితంగా తీసుకుని, పెండింగ్‌లో ఉంచకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హైదరాబాద్ ప్రజాభవన్ నుండి వచ్చిన దరఖాస్తుల విషయంలో కూడా తగిన చర్యలు తీసుకొని తక్షణ నివేదికలు పంపించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై దరఖాస్తు దారులకు సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను తెలియచేయాలని ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు పరిష్కరించడమేనని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తులను కోల్పోవడం బాధాకరం

**ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు....**

**విజయవాడ చీఫ్ బ్యూరో జూన్ 30 నంది పత్రిక**

**కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే సత్యానందరావు....**

విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ జీవన్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎస్సై అశోక్ స్వగ్రామైన నరసాపురం వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కానిస్టేబుల్ జీవన్ కుటుంబ సభ్యులను ఆలమూరులో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇరువురు మంచి వ్యక్తులని, పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు.



# హాస్టల్ ను ముంచెత్తిన వరద.. 162 మంది పిల్లలను కాపాడుకున్న స్థానికులు..

జార?ండ్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓ ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాల పూర్తిగా నీట మునిగింది. అందులో చిక్కుకుపోయిన 162 మంది విద్యార్థులను పోలీసులు, స్థానికులు కలిసి కాపాడారు. విద్యార్థులు శనివారం రాత్రంతా వర్షంలో తడుస్తూ భయంతో పాఠశాల పైకప్పుపైనే గడిపారు. తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలోని కోవాలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లవ్ కుశ్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది.భారీ వర్షాలతో పాఠశాల భవనం నీటిలో మునిగిపోవడంతో, ఉపాధ్యాయులు విద్యార్థులను మేడపైకిచేర్చారని ఎస్పీ (రూరల్) రిషభా గర్గ్ తెలిపారు. ఆదివారం ఉదయం 5:30 గంటలకు సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్తులతో కలిసి సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుతం పాఠశాలకు సెలవులు ప్రకటించినట్లు అధికారులు వెల్లడించారు.స్థానిక విద్యార్థులను వారి ఇళ్లకు పంపించగా, ఇతర ప్రాంతాల విద్యార్థులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# అస్తిత్వాన్ని తొక్కాలని చూస్తే ఊరుకోం..

**నేడంతా డిజిటల్ మయమే..**
**సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం**
**ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్..**
**డిజిటల్ మీడియా ఎడిటర్స్ కార్యవర్గం ఎన్నిక..**

భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి: డిజిటల్ మీడియా అని చిన్నచూపు చూస్తే ఊరుకునేది లేదని, నేటి డిజిటల్ కాలంలో.. అన్ని పత్రికలు సోషల్ మీడియా ప్లాట్ ఫాంనే ఆశ్రయిస్తున్నాయని వరంగల్ డిజిటల్ మీడియా ఎడిటర్లు అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్ల సమావేశం వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిజిటల్ పేపర్లకు రాజకీయంగా, ప్రభుత్వ అధికారుల నుంచి రావాల్సిన గుర్తింపుపై చర్చించారు. మనం ఉన్నది ఆశించే స్థాయిలోకాదని, శాసించే స్థాయిలో ఉన్నామన్నారు. అన్ని పత్రికల్లా మనం కూడా ప్రభుత్వ, రాజకీయ, ప్రజల సమస్యలపై కథనాలు ఇస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని పేపర్లు డిజిటల్ వైపే చూస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఓరుగల్లు డిజిటల్ మీడియా ఎడిటర్స్ సంఘానికి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం సలహాదారులుగా నేటిధాత్రి ఎడిటర్ కట్ట రాఘవేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, ఉపాధ్యక్షులుగా స్పాట్ వాయిస్ ఎడిటర్ చేలిక రాజేంద్రప్రసాద్, అక్షరశక్తి ఎడిటర్ పల్లె రవివంశీమోహన్, ఘంటారావం ఎడిటర్ బొల్లెపల్లి. కిషన్, ప్రధాన కార్యదర్శిగా అక్షరదర్బార్ ఎడిటర్ వేముల రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా జననిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్, మన కలం ఎడిటర్ సుంకరనేని నర్సయ్య, అక్షర సవాల్ ఎడిటర్ బాదవత్ బాలాజీ నాయక్, సంస్కృతిక కార్యదర్శిగా ఎడిటర్ యాంసాని శ్రీనివాస్, ట్రెజరరీగా కౌడగాని మోహన్ రావు, మీడియా ఇన్ చార్జ్ గా స్పాట్ వాయిస్ నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా రావుల రాజేశం, లింగబత్తిని కృష్ణ, సంపతి ప్రభాకర్ రావు, దాసరి మధు సూదన్, వక్కల వెంకటస్వామి, చల్లా రాజిరెడ్డి, కోల జనార్దన్, కే. కిరణ్, పెంచాల రాజును ఎన్నుకున్నారు.



# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



జూన్ 30 పల్లె వెలుగు దినపత్రిక.నాగారం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నాగారం ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతియుత దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తమ జీవితాలను త్యాగం చేసి, రాష్టం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమిస్తే తమను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఉద్యమకారులమంతా కాంగ్రెస్ గెలుపుకు కృషి చేశామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఆలస్యం చేయకుండా వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల శాంతియుత దీక్షలో పలు పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ గౌడ్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు సాయినాథ్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఉద్యమకారులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు





**తోటకూర వజ్రేష్ యాదవ్**

జూన్ 30. పల్లె వెలుగు దినపత్రిక. నాగారం: సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల షాపింగ్ కాంప్లెక్స్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పల్లపు యాదగిరితో పాటు 25 మంది కమిటీ సభ్యులు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ పలువురికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను చూసి పార్టీ లో చేరుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నాడని, దాంతో ప్రతి ఒక్కరి చూపు కాంగ్రెస్ వైపే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, 16వ వార్డు కాంగ్రెస్

అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజయ్, మాదిరెడ్డి రాజి రెడ్డి, వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, సురేమాన్, యాదిరెడ్డి, జయ, మధు, వెంకటేశ్వర్లు, లక్ష్మి, సలేమాన్ వెంకటేష్, వెంకటమ్మ, రమేష్, మహేష్, రాజు, మోహన్, సోనీ, రజిత తదితరులు పాల్గొన్నారు.





# సేఫ్టీ మోకులను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి..

**- తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్..**



భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సేఫ్టీ మోకులను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్ఎం కొత్తపల్లి శివారు సోలిపేట తాటివనంలో సోమవారం వివిధ గ్రామాలకు చెందిన 150 మంది గీత కార్మికులకు సేఫ్టీమోకులను శ్రీపతి ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉన్న మోకులతో గీతా కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నప్పటికీ ప్రమాదవశాత్తు జారి కింద పడుతుండడంతో, ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రమాదాలను నివారించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీమోగులను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మూడో విడత జిల్లాకు 150 సేఫ్టీ మోకులు రాగా, సోలిపేట తాటివానంలో బీసీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో సేఫ్టీ మోకులు అందించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు గాను ఈ సేఫ్టీ మోకులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, ఎక్సైజ్ శాఖ ఎస్సై రబ్బాని, ఎస్ ఎం కొత్తపల్లి గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు ఆరెల్లి రఘుపతి గౌడ్, ఉమ్మ గాని తిరుపతి గౌడ్, ముక్కెర భాను గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాద ఘటన బాధాకరం





**ముమ్మరంగా సాగుతున్న సహాయక చర్యలు..**
**ప్రతి క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం..**
**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి...**
**ప్రభుత్వం తరపున**

**ఆదుకుంటాం..**
**నీలం మధు ముదిరాజ్..**

పటాన్ చెరు జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి: ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పాశమైలారంలోనీ సిగాచి పరిశ్రమలో సంభవించిన ప్రమాదం బాధాకరమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

సోమవారం మంత్రులు దామోదర రాజ నరసింహ, వివేక్ వెంకటస్వామి, జిల్లా అధికారుల వెంట ప్రమాద స్థలాన్ని పరిశీలించడంతో పాటు వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే అప్రమత్తం అయిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారని వివరించారు. గాయపడిన 26 మందికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రిలకు తరలించే విధంగా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదం దురదృష్టకరమని, ప్రమాద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..







# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకం వ్యవహారంపై ఆ పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ రాష్ట్ర సారథిని అధిష్టానం నామినేట్ చేయడం సరికాదని, అంతర్గత ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ఇలా నావాళ్లు, నీవాళ్లు అంటూ నియామకాలు చేపడితే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్టానం ఇప్పటికే ఒక వ్యక్తి పేరును ఖరారు చేసినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోందని రాజాసింగ్ తెలిపారు. ఈ పద్ధతిని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.

# సుదీర్ఘ కాలం ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం :జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి:** ఖాజా మోహినుద్దీన్ 37 సంవత్సరాలు రెవెన్యూ శాఖలో నిర్విరామ సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టరేట్ లో పరిపాలన అధికారి విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాజా మోహినుద్దీన్ ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు.మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. విరమణ పొందుతున్న ఉద్యోగులు తమ జ్ఞాపకాలను, అనుభవాలను ప్రస్తుత ఉద్యోగులతో పంచుకోవాలని కలెక్టర్ సూచించారు.37 సంవత్సరాలు సుదీర్ఘ కాలం ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి,మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. ఉద్యోగి జీవితంలో చేసిన మంచి పనులు ప్రజల మనసులో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు.ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఏఓ కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో, ప్రశాంతంగా గడవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఉద్యోగ విరమణ చేసిన ఏఓ ఖాజా మోహీనుద్దీన్ 1988లో జూనియర్ అసిస్టెంట్ గా విధులలో చేరి, అంచెలంచెలుగా పదోన్నతులు పొంది పరిపాలన అదికారిగా ( తహసీల్దార్ క్యాడర్) లో పదవీ విరమణ చేసినట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో సామరస్యంగా వ్యవహరించాలని, అలా చేయడం వల్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.అనంతరం ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎస్డీసీ వైవి రమేష్, జిల్లా అధికారులు,తహసిల్దారులు,డిటిలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలి

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు)**
**హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక**
**పత్రికల ఎంప్యానల్ మెంట్ వెంటనే చేపట్టాలి**
**తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.**

**హనుమకొండ జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలలో నాలుగవ స్తంభం లాంటి జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దాడులు పునరావృతం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా కమిటీ ఎన్నిక జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడుల నిరోధానికి ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించే అమలు చేయడం వల్ల దాడులను నివారించవచ్చునని సూచించారు.ప్రభుత్వం ఎప్పటి కప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, చానల్స్ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎం ప్యానల్ ఎంపానెల్ మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని అన్నారు. ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తి గత ప్రయోజనాలకే పరిమితమయ్యాయని ఆయన విమర్శించారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హన్మకొండ జిల్లా కమిటీ : జిల్లా అధ్యక్షుడిగా ముత్తోజు రాము, ప్రధాన కార్యదర్శిగా దొరి హరికృష్ణ , కోశాధికారిగా గణపనేని చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా పబ్బు రాజ్ కుమార్, ఆర్.అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులు దాడి బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మంద సదానందం, బెల్లంపల్లి చరణ్ ,ఈసీ మెంబర్లుగా గోక శ్రవణ్, పొన్నాల సురేష్ లు ఎన్నికయ్యారు.




# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్





**భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి:** సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని రేగొండ మరియు చిట్యాల మండలాల్లోని వివిధ గ్రామాలల్లో పర్యటించారు. ఆయా గ్రామాలల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు. చనిపోయిన వారి చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరుకున్నారు.ముందుగా రేగొండ మండల మాజీ ఎంపీపీ మండల తిరుపతి గౌడ్,తల్లి ఆగమ్మ గౌడ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి తన సంతాపం తెలిపారు. అనంతరం రేపాక గ్రామానికి చెందిన బోయిని తిరుపతి ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బావిలో పడి మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి ఇద్దరు పిల్లల ఉన్నత చదువుల కొరకు తన వంతుగా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

**చిట్యాల మండలంలో..** తిరుమలాపూర్ గ్రామంలో కంచర్ల పోషాలు, చిట్యాల మండల కేంద్రంలో చింతకింది రాజమణి, నవాబుపేట గ్రామంలో మహమ్మద్ హకీమ్, కైలాపూర్ గ్రామంలో సకినాల కుమారస్వామి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అభివృద్ధి పరుస్తాం..

## వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు.. సోమవారం వెల్దండ మండలం చొక్కనపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 12 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. స్తంభాలను గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సాయి రెడ్డి, రషీద్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, కిష్టాల్ , మారేపల్లి శ్రీను, జంగయ్య, సుమంత్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా రామచందర్‌రావు పేరు ఖరారు.

**రంగారెడ్డి, జూన్ 30:** తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది.అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది.

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్‌రావు.పార్టీలో ఎక్కువకాలం ఉన్నవారికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని బీజేపీ కేంద్ర నాయకత్వం నిర్ణయం.అందులో భాగంగానే ఏపీలో మాధవ్,తెలంగాణలో రామచందర్‌రావుల ఎంపిక...



## భారత రాజ్యాంగంలో పౌరులందరికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

### పౌర హక్కుల అవగాహన సదస్సులో అధికారులు



**కీసర , జూన్ 30 ( పల్లె వెలుగు దినపత్రిక):** పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ హరిప్రసాద్, అర్ ఐ విశ్వనాద్, మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోనీ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పౌరులందరికి సమాన హక్కులు కల్పించారని అన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా సమాజంలో అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. సమాజంలో అంటరాని తనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు, కీసర ఆర్ ఐ విశ్వనాథ్, ఎస్ఐ హరి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ సాయిరాజ్, మాజీ ఎంపీటీసీ పంగ ముత్యాలు, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు లింగం, మల్లేష్, వామన్ రావు,అశోక్, సోమయ్య, రవీందర్, రమేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలతో జిల్లా కలెక్టర్ ముకాముఖీ



**భూపాలపల్లి జూన్ 30 పల్లె వెలుగు ప్రతినిధి:** చెల్పూర్ మిల్లెట్స్ విక్రయాలు నిర్వహణకు ఐడిఓసి కార్యాలయంలో క్యాబిన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డీఓకు సూచించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలతో కలెక్టర్ ముకాముఖీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రజల దైనందిన జీవనశైలిలో మిల్లెట్స్ వినియోగం ఆరోగ్య పరంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు.అందుకే చెల్పూర్ మిల్లెట్ యూనిట్ ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ అవసరమున్నదని, ఇందుకోసం ప్రత్యేకంగా కలెక్టర్ కార్యాలయంలో మిల్లెట్ క్యాబిన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మిల్లెట్స్ విక్రయాలు, వ్యాపారం విస్తరణకు రుణాలు అవసరత, తదితర అంశాలను మహిళలతో చర్చించిన కలెక్టర్ అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్డీఓకు సూచించారు. ఇలాంటి యూనిట్లు నిర్వహణ వల్ల మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాలకృష్ణ,చెల్పూర్ మిల్లెట్యూనిట్ నిర్వహకులు రమాదేవి, రజిత, ప్రవళిక, లావణ్య పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి:చాగంటి కిషన్.

**కేసముద్రం, జూన్ 30 పల్లె వెలుగు** తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం, స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా ఎన్నో వీరోచిత పోరాటాలు చేసి లాటిలకు భయపడకుండా, చెరసాలలు సైతం లెక్క చెయ్యకుండా సాధించుకన్న రాష్ట్రములో ఉద్యమ కారులను ఆదుకోవడంలో పాలక వర్గాలు విఫలం చెందాయని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ మండల అధ్యక్షులు చాగంటి కిషన్ ఆవేదన వ్యక్తం చేసారు. కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బగా చాగంటి కిషన్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు 250చ.గ.ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం, రూ.25 వేల పెన్షన్ సాకర్యం, తెలంగాణ రాష్ట్రం కొరకు ఆత్మ బలిధానం చేసిన వీరులకు ఆర్థిక సహాయంతో పాటు వారి కుటుంబానికి ఉద్యోగ సదుపాయం కల్పిస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించక పోవడం వారిని అవమానించాడమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో దశల వారీగా ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ జాక్ కన్వీనర్ మోడెం రవీందర్ గౌడ్, పూర్వ విద్యార్థి యువజన జాక్ కన్వీనర్ దండు శ్రీనివాస్, బాల మోహన్, సోమరాపు వెంకటయ్య, తెలంగాణ వాచ్ డాగ్ చిట్యాల వీరన్న, గాండ్ల మాలెందర్, కళాకారుడు వంగాల అశోక్, జనిగల పరమేష్, వేం వేంకట్ రెడ్డి, కీర్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిక్కేసి ..చిక్కేస్తే....జైలుకే

**కల్వకుర్తి జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక):** హత్యలు దొంగతనాలు దోపిడీలు అత్యాచారాలు వంటి తీవ్రమైన నేరాలు చేస్తే జైలుకెళ్లడం సహజం ఇప్పుడు వీరికి తోడు మందుబాబులు సైతం తోడయ్యారు అదొక మొత్తంలో మందు సేవిస్తే పూజలు లెక్కిస్తున్నారు ప్రమాదకరస్థాయిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసుల స్పెషల్ డ్రైవ్ లో దొరికి జైలు ఫాలో అవుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని హెచ్చరిస్తున్న.. వారు తీరు మార్చుకోకపోవడంతో వీరిపై కల్వకుర్తి డివిజన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ కూడా చెల్లిస్తున్నారు దాదాపు ఆరు మాసాలుగా బ్రీత్ ఎనలైజర్ తో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ డ్రంకన్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి పారే జరిమాణాలు విధించడమే కాకుండా కటకటాల్లోకి పంపుతున్నారు డివిజన్లోని కలవకుర్తి . ఊరుకొండ. వెల్దండ. చారగొండ. వంగూర్ మండల పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ కేసులను నిత్యం నమోదు చేస్తున్నారు ముఖ్యంగా కలవకూడదు పట్టణంలో వారం రోజులుగా ప్రతిరోజు రాత్రి వేళలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఆయా స్టేషన్లో సంబంధిత సీఐలు ఎస్సైలు రోడ్లపైకి వచ్చి బ్రీత్ అనలైజర్ తో తనిఖీలు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు గత ఏడాదిగా జిల్లా వ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు తక్కువగా ఈ ఏడాది మాత్రం రెండింతల ఎటు పెరగడం కొసమెరుపు. అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టడంతో ఒక్కసారిగా మందు బాబుల్లో వణుకు మొదలైంది.

**20 –35 లోపు వాళ్లే అధికం** పోలీసులు చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 20 – 35 సంవత్సరాలలోపు వల్లే అధికంగా ఉన్నారు తల్లిదండ్రులు ఇచ్చే ప్యాకెట్ మనీతో ఫుల్లుగా మద్యం సేవిస్తున్నారు కూలీ పనులకెళ్లే యువకులు సైతం రాత్రుల్లో మద్యం తాగుతున్నారు వీరిని నియంత్రించేందుకు పోలీసులు డ్రైవర్ను చేపడుతున్నారు ఇప్పటివరకు పట్టుబడిన వారిలో అధిక శాతం యువకులు ఉండడం కమన్నార్హం రోడ్డు ప్రమాదాలు కూడా వీరితోనే ఎక్కువ జరుగుతున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు బాధ్యతారహిత్యం ఏమవుతుందని భావన.. తల్లిదండ్రుల భయం లేకపోవడంతో వీరి చేష్టలు పెచ్చుమిరి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.



**మందు బాబుల్లో ద్విచక్ర వాహనదారులే అధికం** కల్వకుర్తి డివిజన్లోని ఐదు మండలాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కుతున్న వారిలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్గం వాహన చేతకుని నోటి వద్ద పైపు పెట్టి ఊదిస్తే కంటెంట్ ఇ ఎం త ఉందనే విషయం ఇప్పుడే తెలిసిపోతుందిపైపుకు అనుసంధానంగా ఉన్న యంత్రంతో ఆ స్థాయి నమోదై 100 ఎమ్మెల్ రక్తంలో బీఎస్సి స్థాయి 30%ఎస్త్ర% కంటే తక్కువగా ఉంటే వాహన తర్వాలను వదిలేస్తారు స్థాయి మించిందా కేసు నమోదు చేసి న్యాయస్థానికి పంపడంతో సేవించిన ఆల్కాలు మోతాదును బేస్ చేసుకుని ఎన్ని రోజులు జైలుకు పంపాలో న్యాయమూర్తి నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది ఇప్పటివరకు పోలీసులు తనిఖీలు చిక్కుకున్న వారిలో 60 – 90 ఎంజి స్థాయి ఉన్నవారే అధికంగా ఉండే ఉంటున్నారు 30 –50 ఎంజి స్థాయి వాళ్ళది రెండో స్థానం మరో పైపు 250– 280 ఎంజి స్థాయి ఉన్నవారు సైతం వాహనాలు నడపడం ఆందోళన కలిగిస్తుంది ఈమధ్య కలవ గుర్తు పట్టణంలో 400 ఎంజి పైగా వచ్చిన సందర్భాలు ఉన్నాయి ఈ సందర్భంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉంటుందని కల్వకుర్తి డివిజన్ పోలీసులు అంటున్నారు ఇటీవల పోలీస్ తనిఖీలు కొంతమంది కారు యజమానులను తనిఖీ చేసినప్పుడు 200 పైబడి ఆల్కహాల్ చేస్తూ చూపించడంలో పోలీసులు ఆశ్చర్యపోయారు అంతా శాతం వచ్చిందంటే అనకాసియన్ స్టేజి కింద లెక్క పెడతారు అలాంటి వ్యక్తులు కారు డ్రైవ్ చేస్తున్నారంటే ఎంత ప్రమాదమో ఊహించుకోవచ్చు.

**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఇలా** డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై పోలీసులు స్పెషల్ ట్రైన్ నిర్వహిస్తున్నారు ఐదు మండలాలకు ఐదు బ్రీత్ అనలైజర్ లు ఉన్నాయి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు అందులో భాగంగా 2024 జూన్ 2025 జూన్ 23వ తేదీ రికార్డుల ప్రకారం కల్వకుర్తిలో 529 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా 36 మంది జైలు శిక్ష పడగా నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల 200 రూపాయలు జరిమన కట్టారు ఊరుకొండలో 90 కేసులు నమోదు కాగా ఐదుగురు జైలుకెల్లగా 80000 జరిమానా కట్టారు వెల్దండ ఒంగోలు చారగొండ మండలాల్లో 313 కేసులు 26 మంది జైలు శిక్ష రెండు లక్షల పదివేల 2500 జరిమానా జమ అయ్యింది ఒక్కసారి దొరికితే జరిమానా సరిపెట్టుకున్న రెండో మారు పట్టుబడితే జైలుకు పంపిన తాఫీదులు కూడా ఉన్నాయి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు సిఐలు నాగార్జున విష్ణువర్ధన్ రెడ్డి కల్వకుర్తి వెల్దాం రా సర్కిల్ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో మేము ప్రత్యేక చర్యలు చేపట్టం మద్యం తాగడం వల్ల ఒక యాక్సిడెంట్ మరణం కూడా సంభవించకూడదనేది పోలీసు శాఖ లక్ష్యం గతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పోల్చుకుంటే ఈ ఏడాది కేసులు పెరిగాయి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నాం ప్రతిరోజు ఈ డ్రైవ్ కొనసాగుతుంది నిషాచారులపై కేసుల నమోదు చేస్తున్నాం కోర్టు ఆదేశాలతో తాగే వాహనం నడుపుతూ పట్టుబడితే రోడ్డు రవాణా సంస్థ అధికారులు లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేస్తారని వాహనదారులు గమనించాలి

# తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు

**హైదరాబాద్ జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక):** ఇప్పుడు తెలంగాణలో ఈ పేరు మారుమోగుతోంది. బిజెపి తెలంగాణ నూతన సారథిగా ఈయన పేరు ఖరారవుతుందనే ప్రచారం సాగుతోంది. ఇంతకీ ఈ రాంచందర్ రావు ఎవరంటే.. హైదరాబాద్ కు చెందిన రాంచందర్ రావు రాజనీతి శాస్త్రంలో ఎంఏతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎల్ఎల్బీ పూర్తి చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఏబీవీపీ విద్యార్థి విభాగంలో ఎంతో యాక్టివ్ గా ఉన్న రాంచందర్ రావు, డిగ్రీ చదివే సమయంలోనే విద్యార్థి సంఘానికి నాయకత్వం వహించాడు. విద్యార్థిగా వివిధ అంశాలపై గళమెత్తి 14సార్లు అరెస్ట్ అయ్యాడు బిజెపి యువ మోర్చా మొదటి స్టేట్ సెక్రటరీగా నియమితుడయ్యాడు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనరల్ సెక్రటరీగా, హైదరాబాద్ నగర బిజెపి అధ్యక్షుడిగా, బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పార్టీలో సుదీర్ఘ అనుభవం సంపాదించారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పలుమార్లు బిజెపి తరపున బరిలోకి దిగడంతో పాటు 2015లో ఎమ్మెల్సీగా గెలిచి మంచి పేరు సంసాదించారు. తెలంగాణ ప్రజల సమస్యలపై గళమెత్తారు, అన్నార్థుల గొంతుగా నిలిచారు. అవినీతిని నిలదీసే నైజం ఉన్న రాంచందర్ రావు గారు.



# ప్రభుత్వ భూములను పరిరక్షించండీ



**నాగర్ కర్నూల్ జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్‌కర్నూల్ జిల్లా పరిసర ప్రాంతాలలో కు0టల ఆక్రమణలు,చెరువు శిఖ0 భూములలో అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక సామాజిక ఉద్యమకారుడు రాజశేఖర శర్మ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణం కొత్త జిల్లా గా ఏర్పడిన నాటి నుండి జిల్లా పరిసర ప్రాంతాలలో చాలా వరకు కు0టలు,చెరువు శిఖ0 భూములు ఆక్రమణలు జరిగినట్లు వివిధ పత్రికలలో వార్తలు వినవస్తున్నాయని ఇట్టి భూఆక్రమణల పై గతంలో కలెక్టర్ గారు కూడ నివేదికలు ఇవ్వమని స0బ0ధిత అధికారులను ఆదేశించినా స0బ0ధిత అధికారులు చర్యల విషయంలో అధికారాలు,ఆధారాలు ఉన్నా ఆలస్యం చేస్తూ నివేదికల పేరుతో కాలయాపన చేయడం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని,పట్టణ ప్రజలకు,రైతులకు మేలు చేసే చెరువులను,కు0టలను కాపాడవలిసిన తక్షణ కర్తవ్యం జిల్లా ఉన్నతాధికారులపై ఉందని ప్రకృతి వనరులను రాజకీయ అ0డద0డలతో చెరబట్టి ధ్వంసం" చేసి కాంక్రీట్ జంగిల్ గా క0దనూలు చెరువు"లను మారుస్తున్నా.జిల్లా ఉన్నతాధికారుల లో ఏమాత్రం చలనం కలగడం లేదని వాపోయారు.

జల వనరులను ఎవరు ఆక్రమించుకున్నా విచక్షణాధికారం ఉపయోగించి ప్రభుత్వ ఆధీనం లోకి తెచ్చుకునే అవకాశం ఉన్నా,ఆ దిశగా ఉన్నతాధికారులు ప్రయత్నించకపోవడం బాధాకరమని,ఆక్రమణలపై కోర్టుకేసులు ఉన్నా కబ్జాదారుల విషయాన్ని ప్రభుత్వ న్యాయవాదుల ద్వారా కోర్టుల దృష్టికి తీసుకెళ్లి కూల్చివేసే అధికారం జిల్లా ఉన్నతాధికారులకు ఉందని,ప్రజల ఆస్తులకు ఏ మాత్రం నష్టం వాటిల్లినా,తమ అధికార దండాన్ని ప్రయోగించే అవకాశం ఉన్నతాధికారులకు ఉన్నా చర్యలు తీసుకోకుండా..ప్రేక్షక పాత్ర వహిస్తే,మిగిలిన ప్రభుత్వ భూమి కూడ కబ్జా ల పాలుకావడంతో పాటు భవిష్యత్తు తరాలకు తీరని నష్టం"చేసిన వారు అవుతారాని సూచించారు.చెరువు బఫర్ జోన్,శిఖ0 పరిధి లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని చట్టంలో ఉన్నా భూ ఆక్రమణదారులు నిర్మాణాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కు0టలను ధ్వంసం చేస్తూ,చెరువు శిఖ0 భూములలో నిర్మాణాలు చేసిన వారిపై పీ.డి యాక్ట్ ఉపయోగించి అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టాల్సి0దిగా పిర్యాదు లో విజ్ఞప్తి చేసారు.

## 52 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



### ఆళ్లగడ్డ అభివృద్ధి మా ధ్యేయం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 30 పల్లె వెలుగు** గడచిన వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలు అభివృద్ధి చేయకపోగా.. విమర్శలలో మాత్రం ముందంజలో ఉన్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ విమర్శించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని శోభమ్మ కాలనీలోరూ 50 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఇంటర్నల్ రోడ్స్ నిర్మాణ పనులకు సోమవారం సాయంత్రంరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజు సంక్షేమం కోసం ఎంతో కష్టపడుతూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ వైసీపీ నేతలు ఆ అభివృద్ధి గురించి ఏ రోజు మాట్లాడకపోగా.. తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేయడంలో మాత్రం ముందంజలో ఉంటారన్నారు. వారి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పెన్షన్ కన్నా తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్ను పెంచి ఇచ్చి వృద్ధులు పేదల జీవితాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగులు నింపారన్నారు. దీపం కనెక్షన్లు, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు అక్కడ చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, నాగిరెడ్డిపల్లె చింతకుంట శేఖర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, నక్కల దీన్నే శ్రీనివాసరెడ్డి, వార్తల విష్ణువర్ధన్ రెడ్డి శంకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ జూన్ 30 (పల్లె వెలుగు):** వెల్దండ గ్రామానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గారి అన్న కుమారుడు రాఘవేందర్ ఆకస్మిక మరణం చెందారు సోమవారం హైదరాబాద్లో నిర్వహించిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, సంజీవ యాదవ్, వెంకటయ్య గౌడ్, జంగయ్య యాదవ్ , కృష్ణారెడ్డి లో తో కలిసి పాల్గొని రాఘవేంద్ర మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు

## ఆమనగల్లు లో కరెంటు కష్టాల నుండి కాపాడండి.



**ఆమనగల్ జూన్ 30 (పల్లె వెలుగు):** ఆకాశంలో వర్షపు మబ్బులు కనబడితే మన ఆమనగలులో కరెంటు కష్టాలు.... గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు వర్షాలు పడ్డాయి గాలిలో వచ్చినయ్ కానీ కానీ రెప్పపాటు లో కూడా కరెంటు పోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కరెంటు ఎందుకు పోతుంది అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పత్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది %దీ=ూ% ప్రభుత్వం లో కరెంటు పోతే వార్త ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో కరెంటు వస్తే వార్తా అవుతుంది ఇప్పటికైనా మేల్కొని రైతులకు న్యాయమైన 24 గంటల వ్యాపారస్తులకు మరియు గృహస్థులకు మీ డిపార్ట్మెంటు ఏ విధంగా కరెంటు బిల్లు వసూలు చేస్తుందో అదేవిధంగా తమరు కూడా వినియోగదారులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ప్రజల ఆగ్రహాన్ని రాబోయే రోజులలో తమరు చూడాల్సి వస్తుందని%దీ=ూ% పార్టీ సీనియర్ నాయకులు పత్య నాయక్ ప్రభుత్వనీ హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోనా శ్రీనునాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, మాజీ కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, సైదుల్ గౌడ్, మల్యా నాయక్, కృష్ణవేణి నాయక్, శ్రీకాంత్ నాయక్, భాస్కర్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యం లో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే గౌరవ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు





**తలకొండపల్లి జూన్ 30 (పల్లె వెలుగు దినపత్రిక):** ఈరోజు తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల లింగయ్య గారి కుమారుడు ప్రవీణ్ గారి వివాహ వేడుకకు మరియు దేశముని నరేష్ గారి పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే గౌరవ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు హాజరై ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,రేణు రెడ్డి, సతీష్ మాదిగ,కాకి కృష్ణ,మండల కృష్ణయ్య,పవన్ వాల్మీకి,దేశముని రాములు,వెంకటయ్య,కాకి శివ,బొల్లి బాల్రాం,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంటి నిర్మాణం కోసం సెమెంట్ అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ అన్న:



**కల్వకుర్తి జూన్ 30 (పల్లె వెలుగు):** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపాలిటీ 16వ వార్డు హనుమాన్ నగర్ కు చెందిన రాజు ఇంటి నిర్మాణం అసంపూర్తిగా ఉందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారి దృష్టి కి తీసుకువెళ్ళగా రాజు ఇంటి నిర్మాణం కొరకు సిమెంట్ సహకరించిన వెంకటేష్ అన్నగారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం గారు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, షకీల్ అహ్మద్, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ రాజీనామా

### బిజెపి సభ్యత్వం రిజైన్ -పార్టీ చీఫ్ కిషన్ రెడ్డికి లేఖ అందజేత



**పల్లె వెలుగు దినపత్రిక:** బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఆప్పటికి రాజీనామా చేశారు అధ్యక్ష ఎన్నికలలో పాల్గొనాలని డిసైడ్ చేసుకున్న ఆయన ఇవాళ నామినేషన్ దాఖలు చేసేందుకు పార్టీ పెద్దలు వద్దన్నట్టుగా తెలిసింది ఈ నేపథ్యంలో తీవ్ర అసహనానికి గురై రాజాసింగ్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రిజైన్ చేసినట్లు ప్రకటించారు రాజీనామా పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కింద చేసినట్లు వెల్లడించారు తెలంగాణలో బిజెపి కిలో కూడా కనుక్కునే వాళ్లు పార్టీలో ఎక్కువయ్యారని మీకు దండం మీ పార్టీకి దండం అంటూ రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు తనను అసెంబ్లీ నుంచి పర్మినెంట్గా సస్పెండ్ చేయాలని పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి శాసనసభ స్పీకర్నును కోరాలంటూ లేఖలో వివరించారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com